సంపుటి 46 సంచిక 125 ఫిబ్రవరి 2020

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



ఓం నమః పార్వతి పతయే హరహర మహదేవా శంభో శంకరా పరమేశ్వరా!

# విషయ సూచిక


**సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి**........................................................................2

సెక్రటరీ రిపోర్ట్ **– వాణి మోటమఱ్ఱి** ........................................................................3


## శీర్షికలు


శ్రీమద్భగవద్గీత - పెయ్యేటి రంగారావు........................................................................5

ఓం నమశ్శివాయ........................................................................9

వారణాసి వైభవము - గండికోట విశ్వనాథం......... ........................................................................12

ఈ జన్మ నాకొద్దు - ఆలూరి పార్థసారథి ........................................................................16

భజగోవిందం, భజగోవిందం, గోవిందం భజమూఢమతే – పెయ్యేటి రంగారావు ..............................................25

దూరపు కొండలు నునుపు - విజయ గొల్లపూడి ........................................................................27

అమ్మమ్మ చెప్పిన కథ - పెయ్యేటి శ్రీదేవి........................................................................32

ఎర్రరంగు పూవులు - జయరవిచంద్ర ........................................................................41

మూడు తరాల తోట - మల్లికేశ్వరరావు కొంచాడ ........................................................................48

సంగీత నాదామృతం - పద్మ మల్లెల ........................................................................58

పాట నేర్చుకుందామా, పాడుకుందామా........................................................................62

బాలవాహిని........................................................................64

మన తెలుగు సినిమా హాస్యరచయితలు ........................................................................65

లీపు సంవత్సరం........................................................................66

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!


email: vahini@sydneytelugu.org

**ఎడిటర్**
విజయ మాధవి గొల్లపూడి

**అసోసియేట్ ఎడిటర్**
సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి

**వెబ్ అడ్మిన్**
అపర్ణ సుసర్ల


# సంపాదకీయం

మాఘమాసం, ఫిబ్రవరి వాహిని మాసపత్రిక పాఠకులందరికీ సవినయ ఆహ్వానం. ఈ నెల ఆకర్షణీయమైన కథలు, అంశాలు వాహిని పత్రికలో పొందుపరచడమైనది.

ఒక రచయిత మనకు కథ అందిస్తున్నారు అంటే ప్రత్యేకమైన పాత్రలను సృష్టించి, చక్కని తెలుగు భాషతో వారి అనుభవాన్ని, విషయపరిజ్ఞానాన్ని జోడించి ఒక కళాఖండాన్ని అందించే ప్రయత్నాన్ని కథ ద్వారా పాఠకులు తెలుసుకుంటారు. సమాజంలో బాహాటంగా చెప్పలేని సున్నితమైన విషయాలు, జీవితంలో వ్యక్తి వేసే తప్పటడుగులు ఇలా ఎన్నో సన్నివేశాలతో పాత్రల ద్వారా రచయిత తెలియచేస్తూ సందేశం, హాస్యం, వ్యంగ్యం ఇలా రచనాశైలిలో జోడిస్తారు. అటువంటి కథలకు మన వాహిని మాసపత్రిక చక్కని మాధ్యమం.

వచ్చే మార్చి నెల 29 వ తేదీన మన వాహిని మాసపత్రిక కోసం తెలుగు సాహిత్యం, భాష, రచనలు ఈ అంశాలతో సాహితీసదస్సు నిర్వహించబోతున్నాము. వివరాలు ముందుపేజీలో పొందుపరిచాము. పాఠకులు, సాహితీ పిపాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని భావిస్తున్నాము.

ఆశ...ఆశ... ఆశ అదే మనిషిని జీవితంలో ముందుకు నడిపిస్తుంది. భవిష్యత్తుపై ఆశ, చేసే పనిమీద ధ్యాస, నిరంతర సాధన, అన్వేషణ ఇవే మనిషిగా జన్మించిన ప్రతివ్యక్తికి జీవితం సార్థకం చేసుకోవడానికి అవలంబించవలసిన సూత్రాలు.

ప్రస్తుత తరుణంలో ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, మానవాళిపై హానికరజీవరాశుల దాడి ఇలా ఎన్నో సమస్యలుగా పరిణమిస్తున్నాయి. మనలోని ధైర్యాన్ని కూడగట్టుకుని ఆధ్యాత్మిక ప్రార్థనలతో మనవారంతా క్షేమంగా ఉండాలని కోరుకుందాము.

ప్రస్తుతానికి వాహిని లో పొందుపరచిన విలువైన సాహిత్యసంపదను ఆస్వాదించగలరని భావిస్తూ, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటూ.....మీ శ్రేయోభిలాషి


విజయ గొల్లపూడి

0438293687

vahini@sydneytelugu.org



## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణి మోటమఱ్ఱి
0418 184 111


ట్రెసరర్:మూర్తి ఒలేటి
0402 137 475


కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమఱ్ఱి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నెలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear STA Members and friends,
Hope you all had nice Sankranthi, Australia Day and Indian Republic Day celebrations with family and friends. You all must have watched enough Tennis and Cricket.
Schools are open now for the New Academic year. Just as we are expecting some cooler weather in the coming weeks, we are now facing a new worry, "Coronavirus". Please read the following information carefully which came to us through Federation of Community Language Schools.

Over the last few weeks, you would have heard about the outbreak of the Coronavirus in China including the reports over the weekend of five confirmed cases in Sydney. The NSW Federation of Community Language Schools Inc. is committed to monitoring the situation, and provide you with the following updated information.

The NSW Government has today requested that children who have visited China in the last two weeks not attend school or childcare services until 14 days have lapsed from their date of departure from China.

The Commonwealth Department of Health has confirmed that all passengers disembarking from planes from China are being given comprehensive information about coronavirus in both English and Mandarin.

NSW Health has been contacting passengers who were on the same planes as confirmed cases to provide appropriate advice and has processes in place to identify any close contacts of cases confirmed in Australia.

Parents with concerns can contact their local Public Health Unit on **1300 066 055** for advice or visit the dedicated NSW Health information page External link.

Anyone who develops a fever, cough, sore throat or shortness of breath within 14 days of travel to Hubei or contact with a person with confirmed coronavirus, should immediately isolate themselves from other people, contact their GP or local emergency department or call the health direct helpline **1800 022 222.**

Upcoming Events:

- 4th Mar-10th Mar 2020 – Brahmasri Samavedam Shanmukhasarma gari Pravachanams
- 10.30am to 2.30pm, Sunday, 22 Mar 2020 – Women's Day and Holi Celebrations – coordinated by STA Vanitha Mandali.
- 11.30am-3.30pm, Sunday, 29 Mar 2020 – Sahithi Sadassu organized by STA Vahini Team
- Sunday, 17 May 2020 – STA Ugadi Celebrations - details will be provided soon.

Happy Valentine's Day & Happy Siva Rathri to you all.

Best Regards,
Vani Saradhi Motamarri
Secretary, Sydney Telugu Association

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖


**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



**అధ ప్రథమోధ్యాయః = అర్జున విషాదయోగః (మొదటి అధ్యాయము - అర్జున విషాదయోగము)**

10.

అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్ |

పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్ || 10 ||

భీష్మాభిరక్షితమ్ = భీష్మునిచే రక్షింపబడుచున్న

అస్మాకమ్ = మన యొక్క

తత్, బలమ్ = ఆ సేన

అపర్యాప్తమ్ = అపరిమితమైనది

తు, భీమాభిరక్షితమ్ = ఐన, భీమునిచే రక్షింపబడుచున్న

ఏతేషామ్ = వీరియొక్క

ఇదమ్, బలమ్ = ఈ సైన్యము

పర్యాప్తమ్ = పరిమితమైనది.

భీష్మపితామహునిచే రక్షింపబడుతున్న మన సేన అపరిమితమైనది. కాని, భీముడిచే రక్షింపబడుతున్న సైన్యము సంఖ్యాపరంగా పరిమితమైనది. పాండవులది ఏడు అక్షౌహిణుల సైన్యం. కౌరవులది పదకొండు అక్షౌహిణుల సైన్యం. అందువలన వారిని తేలికగా జయించవచ్చు అని మనసులో సమాధాన పడుతున్నాడు.)

ఇక్కడ విశేషమేమంటే తన సైన్యం భీష్మాభిరక్షితమ్ అని దుర్యోధనుడు అన్నాడు. భీష్మాచార్యులవారు సైన్యాధిపత్యం వహిస్తున్నందు వలన అలా అనడమే ఉచితం. కాని పాండవుల సేనకు ధృష్టద్యుమ్నుడు నాయకత్వం వహిస్తుండగా భీమాభిరక్షితమ్ అని ఎందుకన్నాడు? దానికి రెండు కారణాలున్నాయి. లోగడ మనం చెప్పుకున్నాము. (4 వ శ్లోకం) పాండవుల సేనలో భీమార్జునులతో సమానమైన పరాక్రమం గల సైనికులెందరో పాండవ సైన్యంలో వున్నారని దుర్యోధనుడు అన్నాడు. ఎందుకంటే దుర్యోధనుడు వారిద్దరిని చూచి భయపడుతున్నాడు. పైగా భీముడు ప్రతిజ్ఞలు చేసి, కౌరవుల నందరినీ మట్టుపెట్టడానికి కృతనిశ్చయుడై వున్నాడు. అందుకని సేనాధిపతి ధృష్టద్యుమ్నుడైనప్పటికీ, భీముడు ఆ సైన్యాన్నంతటినీ రక్షిస్తున్నాడు కనుక అలా అన్నాడు. ఇక రెండవ కారణమేమంటే, కురుక్షేత్రసంగ్రామం యొక్క మొదటి రోజున ధృష్టద్యుమ్నుడు తన సేనను వజ్రవ్యూహం రచించి నిలబెట్టాడు. ఆ వ్యూహాన్ని రక్షించడానికి అగ్రభాగాన భీముడిని నిలబెట్టాడు. అందువలన వజ్రవ్యూహాకారంలో వున్న పాండవుల సేనను అగ్రభాగాన నిలచి భీముడు రక్షిస్తున్నందు వలన భీమాభిరక్షితమ్ అన్నాడు.

11.

అయనేషు చ సర్వేషు యథాభాగమవస్థితాః
భీష్మమేవాభిరక్షంతు భవంతః సర్వ ఏవ హి || 11 ||

చ = కాబట్టి
సర్వఏవ = సమస్తమైన
భవన్తోహి = తామందరు
సర్వేషు = సమస్తమైన
అయనేషు = అయనముల యందు (అనగా యుద్ధప్రారంభ సమయమున ప్రధాన నాయకులేయే స్థలముల యందుండవలెనో, ఆ యా స్థలముల యందు)
యథాభాగం = ఎవరెవరికి ఏయే స్థానములు నియమింప బడినవో, ఆయా స్థానముల యందు
అవస్థితాః = ఉన్న వారలై
భీష్మమేవ = భీష్మునిసే
అభిరక్షంతు = అంతటను రక్షింతురు గాత.

మనుక మీరందరూ మీ మీ స్థానములలో సుస్థిరముగా నిలచి అన్ని వైపుల నుండి భీష్మపితామహుని రక్షింతురు గావుత.

భీష్ముడొక్కడు క్షేమంగా వుంటే, తన సైన్యమంతా క్షేమంగానే వుంటుందని దుర్యోధనుడికి తెలుసు. ఎందుకంటే ఆయన ఒక్కడే ఎదురు నిలబడి శత్రుసైన్యం మొత్తాన్ని సంహరించ గలడు. అందుకే ఆయనను రక్షించ వలసిన బాధ్యతను మిగిలిన సైన్యానికి అప్పజెప్పాడు. అంతేకాదు, ద్రుపదుడి కొడుకు అయిన శిఖండి మొదట్లో స్త్రీ రూపం కలిగి వున్నందు వలన పేడి అయిన అతడితో తాను యుద్ధం చెయ్యనని భీష్ముడు ప్రతిజ్ఞ చేసాడు. ఇప్పుడు పాండవులు శిఖండిని భీష్మునికి ఎదురుగా నిలబెడితే,

ఆయన శస్త్రాలను వదిలిపెట్టేస్తాడు.  ఆ పరిస్థితే వస్తే శిఖండిని సంహరించేంత వరకు, ఆయనను కాపాడుకోవలసిన బాధ్యత మిగిలిన సైన్యానికి వుంటుంది.

12.

తస్య సంజనయన్ హర్షం కురువృద్ధః  పితామహః |

సింహనాదం వినద్యోచ్చైః శంఖం దధ్మౌ ప్రతాపవాన్  || 12 ||

ప్రతాపవాన్ = పరాక్రమవంతుడును

పితామహః = తాతయు

కురువృద్ధః = కురువంశ రాజులలో వృద్ధుడును అగు భీష్ముడు

తస్య = అతడికి (తాను ప్రభువైనను ద్రోణాచార్యుని సమీపమునకేగి భీతుడై యేమోమో పలుకుచున్న దుర్యోధనునకు)

హర్షం = సంతోషమును

సంజనయన్ = పుట్టించుచు

ఉచ్చైః = గట్టిగా

సింహనాదం = సింహనాధమును

వినద్య = పలికి (చేసి)


శంఖం = శంఖమును

దధ్మౌ = పూరించెను.

భీష్ముడు దుర్యోధనుడు ద్రోణాచార్యుడితో ఏమేమో మాట్లాడడం గమనించాడు.  అతడి ముఖకవళికలను పరికించాడు.  దుర్యోధనుని మొహంలో కనపడుతున్న కించిత్తు బెదురును తెలుసుకున్నాడు.  జరగబోయే యుద్ధమా, సామాన్యమైనది కాదు.  అందరూ ఎట్టి ఏమరుపాటు లేక పరాక్రమంతో శత్రువులతో పోరు సలిపి తమ రాజుకు విజయాన్ని చేకూర్చవలసిన అవసరం వుంది.  అందువలన దుర్యోధనునికి సంతోషం కలిగించడానికి, తన సైన్యానికి ఉత్సాహం కలిగించడానికి మేఘగంభీర స్వరంతో సింహనాదం చేసి, తన శంఖం పూరించాడు. యుద్ధం మొదలవబోతోందన్న దానికి సూచనగా రణభేరి మోగించేవారు.  అలాగే శత్రువులకు బెదురు పుట్టించడానికి, తన వారికి ధైర్యాన్ని కలిగించడానికి సింహనాదం చెయ్యడం, శంఖం పూరించడం చేసేవారు.  (ఇప్పుడు కరాటే పోటీలలో ఎదుటి వాడితో పోరాడేటప్పుడు సింహనాదం చెయ్యడంలో ఉద్దేశ్యం కూడా ఎదుటివారిలో బెదురు పుట్టించడానికి, తనను తాను ఉత్సాహపరుచుకోవడానికే.)

ఓం నమో భగవతే వాసుదేవాయ!

❖❖❖❖❖


# సిడ్నీ తెలుగు వాహిని రెండవ సాహితీ సదస్సుకు ఆహ్వానం



**సిడ్నీ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో**

**తెలుగువాహిని రెండవ సాహితీ సదస్సు**

**నిర్వహించబడుతోంది**

**వేదిక: West Epping Community Centre,**

**Dent Street, Epping, NSW 2121**

**తేది: మార్చి 29, 2020**

**సమయం: 11.30 am – 3.30 pm**

తెలుగుభాషా ప్రేమికులకు, సాహిత్యాభిమానులకు, వాహిని పాఠకులకు రెండవ తెలుగుసాహితీ సదస్సుకు ఇదే మా ఆహ్వానం. చక్కనైన, మన తీయనైన తెలుగు భాషలో ఉపన్యాసాలకు వేదిక. మీలో తెలుగు భాష, సాహిత్యం, కవులు, రచనలు అంశాలపై ప్రసంగించదలుకున్న వారు మీ పేరు నమోదు చేసుకోవాలని మనవి చేస్తున్నాము.

అలాగే ఈ సాహితీ సదస్సు కు హాజరు కాదలచుకున్న వారు, భోజన సదుపాయము ఏర్పాటు నిమిత్తమై RSVP తప్పక ఇవ్వవలసి ఉంటుంది మార్చి 15వ తేదీలోగా.

**వివరాలకు సంప్రదించండి:**

శ్రీమతి విజయ గొల్లపూడి 0438 293 687

సమయం, సీట్లు పరిమితము కావున త్వరపడి మీ పేరును నమోదు చేసుకోవలసినదిగా కోరుతున్నాము. మీరు ప్రసంగించవలసిన అంశం వివరాలు ఈ మెయిలు ద్వారా vahini@sydneytelugu.org కు పంపండి.

# ఓం నమశ్శివాయ



ఓంకారం తం పరంబ్రహ్మ

సర్వం ఓంకార సంభవం I

అకారోకార మాంతాయ

ఓంకారాయ నమోనమః II

ప్రతి మంత్రానికి ముందు 'ఓం'కారం ఉంటుంది. 'ఓం'కారాన్నే ప్రణవం అని కూడా అంటారు. పరమాత్మను శబ్దరూపంలో 'ఓం'కారంతో సూచిస్తారన్నమాట. ఏ ప్రార్థన, పూజలైనా ఓంకారంతో మొదలౌతుంది. ఇది ఏకాగ్రతకు, ధ్యానానికి సహాయకారిగా ఉంటుంది. 'ఓం'కారంలోని 'అ, ఉ, మ' అనే అక్షరాలు మూడు అవస్థలైన జాగ్రదవస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థలకు అనుభవాలకు సంకేతం. మూడు అక్షరాలు కలిపి 'ఓం' కారంగా ఉచ్చరింపబడినపుడు నాలుగవ స్థితియైన తురీయావస్థను చేరుకోవడానికి మార్గం సుగమమవుతుంది.

ఓంకారమే ప్రణవము. నటరాజ స్వామి ఆనంద నాట్యం చేసే సమయంలో ఆయన కాలి అందె యొక్క మువ్వ ఒకటి జారి క్రిందకు పడిందని, అదియే ఓంకార నాదం చేసిందని, సృష్టికి పూర్వం కేవలం ఓంకార శబ్దం మాత్రమే ఉన్నదని అంటారు. ప్రణవము పరబ్రహ్మ రూపమని, సకల మంత్రములకు, వేదములకు మూలము. దేవతల స్వరూపం అని అంటారు. ప్రకృతిలో జనించిన ప్రణవము అందులోనే లయమవుతుంది. అ+ఉ+మ్ అనే శబ్దముల కలయికే ఓంకారము. ఇందులోని 'అ'కారము సృష్టిని, 'ఉ'కారము స్థితిని, 'మ'కారము లయమును సూచిస్తుంది. ఆ మూడు కూడా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల రూపములు. కాలాతీతమైనదీ ప్రణవము. ఇంద్రియ నిగ్రహం కలిగి, పవిత్ర భక్తితో, ఓంకారాన్ని జపిస్తూ ఉపాసించే వారు దీర్ఘాయుష్కులై, బ్రహ్మ తేజస్వులై, అపార ప్రజ్ఞావంతులై ఉంటారని మనుస్మృతి.చెపుతుంది.

మార్కండేయుని తల్లి మరుద్వతి, మృగశృంగుని భార్యలు కాశీ విశేవశ్వరుని ఓంకారోపదేశంవలన మోక్షం పొందుతారు. ఈ ఓంకారమునే యమధర్మరాజు నచికేతుడనే ఋషి పుత్రునకు (కఠోపనిషత్తు), విష్ణువు తన సేవకుడైన గరుత్మంతునకు (గరుడపురాణం) ఉపదేశించినట్లు చెప్పబడింది.




**ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్**

**యః ప్రయాతి త్యజన్ దేహం సయాతి పరమాం గతిమ్-** అని భగవద్గీత 8వ అధ్యాయం- 13వ శ్లోకంలో చెప్పబడింది. ప్రాణ ప్రయాణకాలంలో ఏకాక్షరమై, బ్రహ్మ వాచకమగు ఓంకారాన్ని స్మరిస్తూ, ఓంకార రూపుడైన దేవుడిని భావిస్తూ ఎవరైతే దేహాన్ని వీడుతారో, అట్టివారు ఉన్న పరమగతియైన బ్రహ్మ పదమును పొందెదరని గీతాచార్యుడు చెప్పారు.

పతంజలి మహర్షి తన యోగ శాస్త్రములో **'తస్య వాచకః ప్రణవః తజ్జప స్త దర్థ భావనమ్'** అన్నారు. పరబ్రహ్మమే ఓంకారం. ఆ ప్రణవాన్ని జపిస్తూ, దాని అర్థాన్ని భావిస్తూ ఉండాలన్నారు.సామవేదంలోని సన్యాస ఉపనిషత్తులో 'ఎవరైతే ఓంకార జపాన్ని 12 నెలలు చేస్తారో వారు భగవంతుని సాక్షాత్కారం పొందుతారన్నది. మహర్షివేద వ్యాసుడు 'మంత్రాణాం ప్రణవసేతు: అంటూ అత్యంత ప్రాధాన్యాన్ని ఓం కారానికి కల్పించారు.యజుర్వేదం ఓంకారంలో బ్రహ్మయిమిడి ఉన్నాడన్నది. మహర్షి పుష్కరుడు 'ఎవరైతే ఓం కారాన్ని నాభివరకూ నీటిలో వుండి జపిస్తారో వారి సర్వపాపాలు హరిస్తాయన్నారు.

పవిత్ర కాశీనగరంలో ప్రాణం విడిచే జీవులకు పరమశివుడే ప్రణవం ఉపదేశిస్తాడని, అందువలన ఆ జీవులు సర్వపాప విముక్తి నొంది, శివలోకం పొందుతారని శివపురాణం చెబుతోంది.

'ప్రణవః ప్రాణముచ్యతే' - మంత్రములకు ప్రాణం ప్రణవము. ఓంకార సహితంకాని మంత్రం ప్రాణంలేనిదని, "ఓమిత్యేత ముద్గీ ముపాసీత'- ఏకాక్షర స్వరూపమై, ఉద్గీ అని కూడా పేరుగల ఓంకారము ఉపాసించదగినదని, 'ఓంకార ప్రభవా వేదః' వేదములన్నీ ఓంకారమునుండే పుటిటనవని ఉపనిషత్తులు చెబుతున్నాయి.

ఓంకారాన్ని విల్లుగా, బ్రహ్మము లక్ష్యంగా చేసుకొని ఆత్మ అనే బాణం వదిలితే అది లక్ష్యాన్ని గ్రుచ్చుకుని, అందులోనే మమేకం చెంది, అందే ఉండిపోతుంది. అంటే ఆత్మ బ్రహ్మలోనే లీనమవుతుంది అని ముండకోపనిషత్తు చెబుతుంది.పాశ్చాత్య దేశాలలో యోగా మెడిటేషన్ కార్యక్రమాలకు ఓంకారనాదం శబ్ద తరంగాలతో సాధన చేస్తున్నారు. ఓం కారం శబ్దం మించిన శబ్దం ఈ ప్రపంచంలో ఏదీ లేదు

❖❖❖❖❖



శ్రీ గురుభ్యో నమః　　శ్రీ మహాగణపతయే నమః　　శ్రీ మాత్రే నమః



# బ్రహ్మ శ్రీ డా. సామవేదం షణ్ముఖశర్మ గారి ప్రవచన మహాయజ్ఞము

## సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారి సౌజన్యంతో

**Date: 4th March - 10th March 2020**
**Venue: Strathfield South Public School**
**457 Liverpool Road, Strathfield South, Sydney, NSW 2135**

## సమన్వయ సరస్వతి, బ్రహ్మశ్రీ డా. సామవేదం షణ్ముఖశర్మ గారు

సనాతన ధర్మంలో గురువులు, మహాపురుషులు మరియు శ్రీదత్తాత్రేయ, శ్రీవేంకటేశ్వర, శ్రీఆంజనేయ దేవతా వైభవములతో పాటు శ్రీ కాశీ మాహాత్మ్యము, శ్రీ కాలభైరవ తత్వము వంటి అంశములపై ప్రవచనములు అందించబోతున్నారు

ఈ కార్యక్రమాలకు సకుటుంబ సమేతంగా విచ్చేసి భగవత్కృపకు పాత్రులుకమ్మని కోరుకుంటున్నాము

## CONTRIBUTIONS

**All Days** $116 per family OR $58 per head　　**Single Day** $10 per head

**Aditional Sponsorships**

- Fruit Platter for distribution by Sri Guruji after Aarathi at the end of Pravachanam
- Tea, coffee and cutlery at the venue during the program

Please contact Dr Sundaram Rachakonda-Program convener for additional sponsorships

**Payment Modes**

Bank Transfer: BSB 012 083; A/C 416850535. Bank: ANZ. A/c name: R GOPIKRISHNA
Description: "SS20<your *family name*>" and email receipt to Treasurer

Cheque : Drawn in favour of Gopikrishna Raghavulu
Post to PO BOX 2076, Homebush West, NSW 2140

## THE TEAM

| | |
|---|---|
| **Convener** | Dr Sundaram Rachakonda, 0413019240, rlksumeru@gmail.com |
| **Treasurer** | Sri Gopikrishna Raghavulu, 0411208767, gopikala@hotmail.com |
| **Secretary** | Sri Rajagopal Maddali, 0421808858, rajagopal.m@gmail.com |
| **Venue Volunteer Coordinator** | Sri Sai Gollapudi, 0409907934, gollapudisai@gmail.com |
| **Catering & Food** | Smt Vanaja Khandavalli, 0438088287,vanaja.khandavalli@gmail.com |
| **Contributions** | Smt Laxmi Rachakonda, 0412135099, laxmi_rachakonda@yahoo.com.au |

**Other Sites**

| | | |
|---|---|---|
| Perth | 14-19th Feb 2020 | Sri Murthy Eranki: 0409 377 480 |
| Adelaide | 20-25th Feb 2020 | Sri Uday Bhaskar Nidumolu: 0417 755 871 |
| Melbourne | 26th Feb -2nd March2020 | Smt Ramani Bommakanti:0435 551 435 |
| Canberra | 3rd March 2020 | Smt Sri Sudha Vemuri:0420 979 775 |
| Brisbane | 15th -22nd March 2020 | Dr Prasad Challa:0427 634 927 |

**PLEASE NOTE**

During the program, small children are not allowed inside the hall and parents are not allowed to leave children to play outside the auditorium in view of their safety.
No childcare facilities available at the venue. We regret the inconvenience
Parking: off-street at the venue

Please help us making this event plastic free

# వారణాసి వైభవము - విశ్వేశ్వర స్తుతి

రచన: కీ.శే.గండికోట విశ్వనాధం



**శా.** శ్రీ కాశీపుర వాస దైవముగ వాసింగాంచు సర్వేశ్వరా

నీ కారుణ్య కటాక్ష వీక్షణలతో నిత్యంబు రక్షించుచున్

మా కామ్యార్థములున్ ఫలింప మది సద్భక్తైక్య సద్భావనల్

చేకూర్పన్ వరమీయరావె కరుణన్ శ్రీ కాశి విశ్వేశ్వరా!

**శా.**అంభోజాసన ముఖ్యదేవ గణ పుణ్యస్తోత్ర సంసేవనా

రంభ ప్రాభవ శుంభవైభవము కైలసాచల వ్యాప్తసం

రంభ స్ఫూర్తియు వారణాసి నగరిన్ రంజిల్లు నిత్యంబు,హే

శంభో శంకర! భక్త పాలిత మహేశా యంచు విశ్వేశ్వరా!

శా.గంగా నిర్ఝరిణీ తరంగములు నంగాంగంబులుందాక నే

సాంగోపాంగ సమృద్ధ శుద్ధ మతినై స్నానంబు గావించి,స

ద్గంగాధారికి నంజలింతు కరుణార్ద్రపాంగ దృగ్భంగముల్

రంగారంగ దయాంతరంగ విభుడై రంగ విభుడై రక్షింప విశ్వేశ్వరా!

శా. కాశీ నాధుని అన్నపూర్ణ వుమ హ్రీంకారీశ్వరీ దేవినిన్

నే సేవించి తరించ వచ్చితిని,నన్నేరీతి మన్నించినన్

నీ సాన్నిధ్యమునన్ చెలంగు మదిలో నీ దివ్య తత్వంబు,స

ర్వేశా! భక్తవ శంకరా ! భవ హరా! శ్రీ కార విశ్వేశ్వరా!

శా. ఎవ్వండీ జగమున్ సృజించి దయతో నెవ్వేళ కాపాడునో

ఎవ్వారిన్ భరియించి పెంచి తుదకున్ నేవేళ ప్రాణంబులన్

నొవ్వంజేసి హరింపగా బలిమి నుద్యోగించి శాసించునో

అవ్వానిన్ మహిమాన్వితున్ దలచి నే ప్రార్థింతు విశ్వేశ్వరా!

మ . జననీ గర్భము నందు నుండగనె నా జన్మంబు ధన్యంబుగా

తనరంజేయగ తల్లిదండ్రియును తీర్థక్షేత్ర యాత్రార్థులై

వినుతిన్ జెందెడి వారణాశి పురికిన్ విచ్చేసి పుత్రార్థులై

నిను ప్రార్థింప ఫలించె నంచు వినుదున్ నిక్కంబు విశ్వేశ్వరా!

మ . గత జన్మంబున నేనోర్చిన నసంఖ్యాకంబులౌ పుణ్యసం

తతలబ్ధంబుగ నాకు గల్గెను భవత్సందర్శనంబంచు నే

కుతుకంబొప్పగ వచ్చితిన్ మరల ; భక్తుండన్,మహేశా! హరా!

నితత స్తోత్రములన్ నుతింతు కరుణన్ వీక్షింపు విశ్వేశ్వరా!

మ. పరికింపన్ భగవత్కృపా మహిమ! ఓ పధ్నాల్గు వర్షంబులున్

త్వరగా సాగెను వారణాశి పురి నే దర్శించి ,సద్భక్తితో

శిరమున్ వంచి నమస్కరించి భవదాశీర్వాద సంసిద్ధి సం

భరితానందుడనైతి,నా మదిని నిల్వన్ రావె, విశ్వేశ్వరా!

మ. శివ నామంబు జపింపగా విమల నిశ్చింతాంతరంగంబునన్

కవితావేశ విశేష భావములు లెక్కం మీరి యుప్పొంగి, పె

ల్లువగా నల్లుకొనంగ పద్యముల నాలోచింప నాలించితిన్

భువనంబంతయు నిండెనోయనగ శంభో యంచు విశ్వేశ్వరా!

మ . ఒడలెల్లన్ వెలి బూడిదల్ దళముగా నొప్పారు రూపంబుతో

కడకున్ భిక్షకునై కపాలధరియై, కంఠావృతా సర్పముల్

తొడపై రంజిల్లు భక్త కోటికిని చిద్రూపంబుతో భద్రతల్

నొడ గూర్పన్ దగు దైవమంచు ని ను నేనూహింతు విశ్వేశ్వరా!

❖❖❖❖❖

## తెలుగు కవిత

**మాండలికం సున్నుండ**

**గ్రాంథికం పప్పుండ**

**వ్యవహారికం కలకండ**

శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు

❖❖❖❖❖

**INDAUS Celebrating 15 years of excellence**

We Provide Services Related To:

- General Skilled Migration Visas
- Family Visas
- Employer Based - Skilled Visas
- Long Term Business Visas
- Visitor Visas
- Student Services and Visas
- MRT - Migration Review Tribunal

**INDAUS IMMIGRATION**

Home to all your migration needs...

**You enroll for professional year through us and we do 485 Visa for FREE**

**Good Scholarships & discounts for professional year program**

**Want to Know More Call Sree on 0416 799 306**

**What we do for Students**

**Student Visa Extensions**

**University & Course Change**

**Temporary Visas ( Post Study Work)**

***Sydney (Branch Office)***

Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135

***Melbourne (HQ)***

Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008

***Hyderabad, India***

Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA

Phone: +91 72070 44933

www.indausimmigration.com **Call 1300 699 306** info@indausimmigration.com

# ఈ జన్మ నాకొద్దు!

శ్రీ ఆలూరి పార్థసారథి, సిడ్నీ/చెన్నై

మంచం మీద పడుకొని ఉన్న ౭౮ ఏళ్ళ రంగనాథం మనోనిబ్బరాన్ని సవాలు చేయడానికన్నట్టు, ఇంట్లోకి అడుగు పెట్టింది కోడలు వనజ. ఒక్కసారి గుండెల మీద ఎవరో ఉక్కుపాదంతో తొక్కినట్టయి గుండె బరువెక్కిందతడికి, ఆమె రాకతో. ఆమెతో పాటే ఆమెకత్యంత ప్రియమైన ఆల్సేషన్ 'టైసన్' కూడా లోపలికి వచ్చింది. టైసన్ సింహంలా అడుగులేస్తూ అతడి మంచం దగ్గరగా వచ్చేసరికల్లా గుండె దడదడలాడింది. రంగనాథానికి. హఠాత్తుగా మీద పడి కొరికేస్తుందేమోనన్నంత క్రూరంగా, కనిపించి ఒళ్ళు ఝల్లుమంది. అంతకంటే తీక్షణమైన కళ్ళతో, 'ఇంకా సిగ్గు లేక బతికేవున్నావా రంగనాథం?' అని ఈసడింపుగా ప్రశ్నించినట్టు అనిపించి హృదయం కలుక్కుమంది.

అతడికేం తెలుసు కుక్క మనసు! అది అక్కడే అతడి మంచం దగ్గరే కాళ్ళవైపు కూలబడింది.

వనజ విసుర్లు మొదలయ్యాయి. 'ఛీ పెధవ జన్మ! పెధవ జన్మాని! కుక్కకన్నా హీనమైపోయింది పెధవ బతుకు! పొద్దున్న లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకునేంత వరకు ఒకటే చాకిరి, గొడ్డు చాకిరి! ఇంట్లో నాకూ ఉంది సంత! ఎందుకు? విగ్రహ పుష్టి నైవేద్య నష్టి! పైసాకి పనికిరారు. ముప్పూటలా తిని తొంగోడానికి మాత్రం తయార్ ! తిండికి తిమ్మరాజు పనికి పోతరాజు. కనీసం టైసన్నయినా తిప్పలేడు! అదీ నేనే చూసుకోవాలి. ...'

'కుక్క కన్నా హీనమైపోయింది పెధవ బతుకు! ...' అన్న వనజ ఈసడింపు మాటలు టైసన్ చెవిలో పడి, ఒక్క ఉదుటన రోషంగా లేచింది. మళ్ళీ ఏమనుకుందో ఏమో, చెవులు టపటపా చప్పుడయ్యేలా విసురుగా తల విదిలించింది. 'చాల్లే! నీకూ నాకూ సామ్యమా!' అన్నట్టు ఒళ్ళు దులపరించి తిరిగి కూలబడింది.

వనజ దండకం సాగుతూనేవుంది. రంగనాథం గోడవైపు ఒత్తిగిలి మొహం చాటు చేసుకున్నాడు. చెవులు మూసుకోలేక కళ్ళు మూసుకున్నాడు. వినొద్దనుకున్నా, ఆమె సంధించే బాణాలు సూటిగా చెవుల్లోంచి దూసుకుపోయి గుండెల్ని చీల్చేస్తున్నాయి. మనసుని తూట్లు తూట్లు చేసేస్తున్నాయి. 'భగవంతుడా ఈ నిర్బల నిర్వీర్య శరీరానికి ఇంకా ఈ పంచేంద్రియాలు సవ్యంగా ఎందుకుంచేవయ్యా! కరుణించి కనీసం చెవిటివాణ్ణయినా చేయలేకపోయావా! ఆమాత్రం పుణ్యమయినా చేసుకోలేదా నేను! ...' అని కుమిలిపోతున్నాడు. అతడికి తెలియకుండానే దిండు తడుస్తోంది.

'ఈ జన్మ నాకొద్దు!' అని విసిగిపోయి, జీవితంలో మొట్టమొదటిసారి అనుకున్నాడు రంగనాథం. అలా అనుకోవడమే తడవు తుళ్ళిపడ్డాడు. తనొకప్పుడు ఛాలెంజింగా 'ఎప్పటికీ నేనలా అనను' అన్న మాటలు, ఆ వెనువెంటనే అలా ఒక ముసలతనితో ఐదు దశాబ్దాల క్రితం శపథం చెయ్యటానికి దారి తీసిన సన్నివేశం, రంగనాథం కళ్ళముందు కదలాడింది.

"ఆరోజు తన ఫ్రెండింటికి వెళ్ళినప్పుడు, అలవాటు ప్రకారం వాడి తాతగారి దగ్గర కూర్చుంటూ, 'బాగున్నారా తాతయ్యా!' అని పలకరించాడు తను. దానికతను, 'ఏం బాగో! ఇంకా ఏం చూడాలనో, ఆ భగవంతుడు నన్ను తీసుకెళ్ళట్లేదు. నాకొద్దు ఈ జన్మ! ఈ జన్మ నాకొద్దు!' అని వాపోయాడు.

అప్పుడు తను అతని దగ్గరగా కూర్చొని, అనునయంగా, 'అదేంటి తాతగారు అలా అంటారు! పెద్దవాళ్ళు, అన్నీ తెలిసినవాళ్ళు, మీరే అలా అంటే ఎలా? ఉన్నన్నాళ్ళు, మనవలు మనవరాళ్ళతో హాయిగా ఆనందంగా గడపక, ఇప్పుడివేం మాటలు! సంపాదన లేకపోయినంత మాత్రాన, మీ అవసరం మాకిక లేనట్లే? అలా ఎప్పుడూ అనుకోకండి. మీ అనుభవాల సారం నుంచి మీరిచ్చే మార్గదర్శనం మాకెంతో పనికొస్తుంది. మీ కాలం నాటి కథలు కబుర్లు మీ మనవలకి చెబుతుంటే, మీకు కాలక్షేపం అవడమే గాక వాళ్లకి మన వాళ్ళ గురించి, మన సంస్కృతి గురించీ మంచి అవగాహన ఏర్పడుతుంది. ...' అన్నాడు.

నా మాటలకి అడ్డు వస్తూ అతను, 'నువ్వనుకున్నట్టు ఆ బి.సి. నాటి విషయాలు ఈ రోజుల్లో ఎవడిక్కావాలి? ఎవడికీ అక్కర్లేదు. పాతొక రోత!' అన్నారు.

తను వెంటనే అందుకుని, అతన్ని సాంత్వనపరుస్తూ, 'మీ జ్ఞానం మాక్కావాలి. దానికోసమైనా మీరు కలకాలం ఉండాలి. ఇంకెప్పుడూ అలాటి మాటలనకండి. మీకిప్పుడేం కష్టం వచ్చింది కనుక!' అన్నాడు.

దానికి అతను, 'ఏం చెప్పను రంగా! పీత కష్టాలు పీతవి! నీ వయసులో, నేనూ నీలాగే – 'ఈ ముసలాళ్ళకి, తిని కూర్చోలేక ఇదేం మాయరోగం! ఏ మూలో కూలబడి కృష్ణా రామా అనుకుంటూ భవబంధాలు తెంచుకోక, దేనికి ఈ తాపత్రయం? అనవసరంగా అందరి విషయాల్లో తల దూర్చడం? ఎందుకింకా బతుకు మీద తీపి?' అనుకునేవాణ్ణి.

కానీ ఇప్పుడు ముసలాణ్ణయ్యాక, అలా వేదాంతిలా ఉండలేకపోతున్నాను. మమకారం తెంచుకోలేకపోతున్నాను. ఏమీ చెయ్యలేక, మరణం కోసం ఎదురు చూస్తున్నాను. వయస్సు పెరిగినంత మాత్రాన, నా ఆలోచనలలో ఆచరణలో పరిపక్వత రావడానికి నేనేం ఋషిని, యోగిని కాను. ఆ స్థితికి చేరుకోవడం మాటలు చెప్పినంత సులభం కాదు. మామూలు మనిషిని నేను! అందుకే బాధపడక తప్పదు.

ఇప్పుడు తెలుస్తోంది – పెరిగే వయసుతో పాటు జీవితంలో ఎదురైన అనుభవాలు ఎన్నో పాఠాలు నేర్పుతాయి మనిషికి. వాటితో పాటు ఎన్నో ఆలోచనలు ఆశయాలు ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. బాల్యంలోవి యవ్వనానికి ఉండవు, యవ్వనంలోవి వృద్ధాప్యానికి నిలవవు. నిరంతరం మార్పే! ఏదీ స్థిరం కాదని తెలుస్తుంది. అంతా మృగ్యమేనని, అన్నీ మృగతృష్ణలేనని తెలుసుకుంటాం. అప్పటికిదంతా అయిపోతుంది. అన్నీ వృథా, అంతా వ్యథ! కొన్ని కొన్ని కష్టాలు, బాధలు అనుభవంలోకి వస్తే కాని తెలియవు. అంతే! ఏ చెట్టుకంత గాలి!' అన్నారు.

అప్పుడు తను ఎంతో ఆత్మ విశ్వాసంతో, 'మీ జీవితం మీకలా నిరాశావాదం నేర్పిందేమో కాని, నేనెన్నటికీ మీలా బాధపడను.' అన్నాడు.

అతను చిరునవ్వుతో, 'చూద్దాం! నా వయసొచ్చాక, ఏమంటావో! తనదాకా వస్తే కాని తగువు తెలీదని, నీకే తెలుస్తుంది. అప్పటికి నేనుండను. కానీ, ఆరోజు, 'తాతయ్యా నువ్వన్నదే కరెక్టు. నేను ఓడిపోయాను. నువ్వే గెలిచావు. ఇంకొద్దీ జన్మ! ఎక్కడున్నావో గాని నన్ను నీ దగ్గరకి తీసుకెళ్ళిపో!' అని నువ్వే అంటావు రంగా!' అన్నాడు అంతే నమ్మకంగా.

ఎక్కడ లేని రోషం వచ్చింది తనకి. వెంటనే తను ముసలతనితో, ఛాలెంజింగ్‌గా 'ఎప్పటికీ నేనలా అనను.' అన్నాడు."

'ఏమైంది తన అన్నేళ్ళ ఆత్మవిశ్వాసం? ఛాలెంజ్? నో! ఇంత వేగం చతికిలబడిపోకూడదు. ఓటమిని అంగీకరించకూడదు!' అనుకున్నాడు. 'ఎక్కడ జరిగింది పొరపాటు?' అని గత జీవితపుటల్ని తిరగవేయనారంభించాడు.

సడన్‌గా రంగనాథానికి 'గ్రాసం మనది కాకపోయినా, వాసం మనదై ఉండాలి' అన్న సామెత గుర్తొచ్చింది. 'అదా, తను చేసిన తప్పు?' అనుకున్నాడు.

ఎంతమంది తనకి, 'ఎంత ఒక్కగానొక్క కొడుకైతే మాత్రం, ఇల్లు అమ్మేసి మరీ, రఘువీర్‌ని పెద్ద చదువులు చదివిస్తావా? అంత అవసరమా? ఒకసారి ఆలోచించు.' అని ఉద్బోధలు చెయ్యలేదు! ఇప్పుడున్న చదువుకి ఏదోవొక వ్యాపకం చూసుకోలేడా రఘువీర్? తన కాళ్ళమీద తను నిలబడలేడా? ఆమాత్రం నీవొక్కడికీ తిండి పెట్టలేడా నీకొడుకు? ఒకవేళ రేపుదయం నీకొచ్చే కోడలు సరయినది కాకపోతే ఏం చేస్తావు? నిన్ను సరిగ్గా చూడకపోతే ఏమవుతావు? ఈ ఇల్లయినా మిగుల్చుకుంటే, తిన్నా పస్తులున్నా నీయింట్లో నువ్వు గుట్టుచప్పుడు కాకుండా పరువుగా పడివుంటావు. చావో రేవో నీ బాధేదో నువ్వు పడతావు. అలాక్కాకుండా, ఉన్నదంతా ఊడ్చిపెట్టేశావంటే, నీ బతుకు కుక్క బతుకయిపోతుంది. ఛీఛీ ఛోఛో అన్నా ఎక్కడకీ వెళ్ళలేవు. ఆ పంచనే పడివుండాలి. పడిగాపులు కాయాలి.' అని హితవులు చెప్పినా వినిపించుకోలేదు.

'నా బంగారం మంచిదయితే కంసాలివాణ్ణెందుకు ఆడిపోసుకోవడం అని, మా అబ్బాయి బంగారుకొండ, వాడెప్పుడు అలా చెయ్యడు. వాడు మేలిమి బంగారం. కాబట్టి నా కోడలు కూడా అలాగే వాణ్ణనుసరించి మెసులుకుంటుంది. నన్ను చక్కగా చూసుకుంటుంది. ఇప్పుడు వాడి అభివృద్ధికి దీని అమ్మకం అవసరం! నాకెందుకు ఇల్లు? వాడెక్కడుంటే, అక్కడే ఉంటాను.' అని ధీమాగా అన్నాడు అప్పుడు.

కానీ ఇప్పుడు, వనజా వాళ్ళ అమ్మానాన్నా వచ్చిన దగ్గర్నుంచి, ఒక్కొక్కటీ తెలిసొస్తున్నాయ్. తేడా స్పష్టంగా తెలుస్తోంది. టైసన్‌కున్నంత విలువన్నా లేదు ఈయింట్లో నాకు. అది కనీసం దాని వ్యతిరేకతని వ్యక్తపరచగలదు. 'భౌ' అని కసరగలదు, తిట్టగలదు, తిరగబడగలదు. నేనో? . . .

టైసన్‌కేం! అందరూ దాన్ని పట్టించుకునేవాళ్ళే, పలకరించేవాళ్ళే, దాంతో ఆటలాడేవాళ్ళే, దాన్ని వినోదపరచేవాళ్ళే. దాని ఆరోగ్యం, ఆనందం గురించి ఆందోళన చెందేవాళ్ళే. నా గురించి పట్టించుకునేవాళ్ళే లేరు, ఆలోచించేవాళ్ళే లేరు! ఆలోచించేంత తీరిక, ఓపిక, అవసరం, ఉందా ఎవరికైనా? నా స్పందన ప్రతిస్పందన ఎవరికైనా అసలు కావాలా? నావలన ప్రయోజనం ఎవరికుంది కనుక! ఎవరికీ లేదు! అదే టైసన్ అయితే! ... అంతే! ఈలోకం తీరే అంత! ఎవరితోనైతే ప్రయోజనం ఉంటుందో వారితోటే; ఎంతవరకు అవసరం ఉంటుందో అంతవరకే! ఆతరవాత – ఏరు దాటాక తెప్ప తగలెయ్యడమే! అందులో అసహజమేముంది? నేను కూడా ఈలోకంలో వాణ్ణేగా, నాతో మాత్రం భిన్నంగా ఎలా ప్రవర్తిస్తారు? అలా భిన్నంగా, నాతో ప్రత్యేకంగా ప్రవర్తించాలని అనుకోవడం అవివేకం కాదూ! వెర్రితనం కాదూ! అలాటప్పుడు నేనెందుకు బాధపడాలి? నాలో నేనే ఎందుకు కుమిలిపోవాలి? నో? ఇకపై అలా జరగకూడదు.' అని తనని తాను కూడదీసుకున్నాడు.

ఉన్నట్టుండి, అప్పుడప్పుడు వచ్చే పోటు మళ్ళీ మొదలయింది. వెన్నుకి ప్రక్కగా నడుం దగ్గర మొదలయి నాభికి ఇరుప్రక్కలనుంచి పాకి పొత్తికడుపు దగ్గర ప్రాణాలు పోతాయేమోనన్నంత నొప్పి.

ఎప్పుడూలాగే ఎవరితోనూ చెప్పకుండా, బాధని భరిస్తున్నాడు. 'ఇది భరించేకంటే ప్రాణాలు పోవడమే నయం!' అనిపించింది. మళ్ళీ వెంటనే సర్దుకున్నాడు. 'ఎట్టి పరిస్థితుల్లోను మరణాన్ని ఆహ్వానించకూడదు, పోరాడాలి! దానంతట అదే వచ్చినా, ధైర్యంగా ఎదుర్కోవాలి. తుది శ్వాస వరకు పోరాడాలి!' అనుకున్నాడు పట్టుదలగా. నొప్పితో విలవిలలాడిపోతున్నాడు. మోకాళ్ళు ముడిచి పొట్టలో కుక్కేసుకున్నాడు. బాధని పళ్ళ బిగువున అదిమిపెట్టాడు. 'దీనికి తోడు ఈమధ్య ఉండుండి గుండెల్లో కూడా నొప్పి వస్తోంది! దాని ధర్మమా అని అది కూడా ఇప్పుడే రాలేదు, కనికరించింది!' అని ఊరట చెందాడు.

రంగనాథునికి ఏదో అవుతోందని టైసన్ గ్రహించింది. లేచి నించుంది. అతడు గోడవైపు ఒత్తిగిలి కనిపించాడు. తను ఈయింటికొచ్చిన కొత్తల్లో అచ్చు ఇలాగే బాధపడేవాడు రంగనాథం కొడుకు, రఘువీర్.

అప్పుడు తన వయసు పూర్తిగా నెల అయినా లేదు. రఘువీర్ ఆజానుబాహువు, ఆరడుగుల అందగాడు. అతడి అందం ఆదాయం చూసే, వనజ అతడ్ని పెళ్ళాడిందని అనుకునేవారు ఎరిగినవాళ్ళు. వారి పెళ్ళికి తను లేదు. ఎన్నాళ్ళయినా పిల్లలు కలగకపోవడంతో వనజ నన్ను పెంచుకుందని, స్వంత బిడ్డకంటే ఎక్కువగా చూసుకుంటోందని, అందరూ అపోహపడుతుంటారు. నిజానికి నేనో స్టేటస్ సింబల్ వనజకి. అందుకే ఎవరైనా అతిథులొచ్చినప్పుడు నాచేత విన్యాసాలు చేయించి, మెప్పు పొందుతుంటుంది. ఎలా టైసన్‌లాంటి భయంకరమైన ఆల్సేషన్ని కంట్రోల్లో పెట్టివుంచిందో ప్రదర్శించి, ఆమె అహాన్ని తృప్తిపరచుకుంటుంది. అంతేకాని, ప్రేమా దోమా ఏమీ లేవు.

వనజకి నా ఆరోగ్యం కంటే, ఆమె ఆరోగ్యమే ముఖ్యం! నేను ఆరోగ్యంగా ఉంటేనే ఇంట్లోవున్న వాళ్ళందరూ ఆరోగ్యంగా ఉంటారని, లేకపోతే నావలన వారందరూ ఆసుపత్రి పాలవుతారని, వనజ ఒకరోజు రఘువీర్‌తో అనడం నా చెవులారా

విన్నాను. అందుకే నాకన్నీ, తిండి దగ్గరనుంచి తిరగడం వరకు, టైము ప్రకారం సక్రమంగా జరిగేలా చూస్తుంది. నాకోసం ఒక స్పెషలు డాక్టరున్నాడు. అతడేం చెప్తే అది, ఎలా చెప్తే అలా ఎప్పటికప్పుడు మందులు మాకులు ఇప్పిస్తుంటుంది.

ఎన్ని మందులిస్తేనేంటి! రావలసిన వృద్ధాప్యం అప్పుడే వచ్చేసినట్టుంది. లేకపోతే ఇంటినిండా ఎక్కడపడితే అక్కడ నా ఒంటినుండి రాలిన బొచ్చే ఎందుకు కనిపిస్తుంది? అదీకాక ఇంతకుముందులా ఏ బంతయినా మరోటయినా తెమ్మంటే హుషారుగా పరుగెత్తుకెళ్ళి తెచ్చేదాన్ని. ఇప్పుడదో పిచ్చి ఆటలాగ అనిపిస్తోంది. అంతేకాదు, 'అబ్బా! ఇప్పుడంత దూరం నేను పరుగెత్తుకెళ్ళాలా!' అని తలచుకుంటేనే నీరసం వచ్చేస్తోంది. రోజు క్రమం తప్పకుండా ఎక్సర్‌సైజు చేస్తున్నా, మోర్నింగ్ వాక్, ఈవినింగ్ వాక్ చేస్తున్నా, శరీర దారుఢ్యం తగ్గిపోయింది, శక్తి సన్నగిల్లింది, కండలు జారిపోయాయి. కొవ్వు కరిగిపోయింది.

ఈ మనుషులకి మాత్రం ఏ ఎక్సర్‌సైజు చెయ్యకపోయినా, నిద్రాహారాల్లో నియమం పాటించకపోయినా, వృద్ధాప్యం మాలాగా వేగం రాదు. అయినా 'పాపీ చిరాయు' అని ఎందుకులే మనిషి జన్మ! అసలు వాళ్ళని తలచుకుంటేనే ఒళ్ళు మండిపోతుంది. కంపరం పుడుతుంది. వెధవ మనుషులు! ఛీ! శక్తున్నంత వరకు ఒకలాగా, లేకపోతే ఒకలాగా! దానికితోడు నిరాధారులు, నిర్బలులు, నిస్సహాయులు అయితే, అలాటి వారిపై వీరి అఘాయిత్యం ఇంక చెప్పాలా! కొద్దిరోజులు పోతే నాపనీ ఇంతే, రంగనాథంలాగే! అని అనుకుంటూ మళ్ళీ లేచిన చోటనే కూలబడింది టైసన్.

'పాపం! రఘువీర్ అలా బాధపడుతుంటే వాళ్ళ నాన్న రంగానాథానికి నిద్రపట్టేది కాదు. రఘువీర్‌కి సేవలు చేసేవాడు. రఘువీర్‌కి తరచు పాదాలు వాచేవి, జ్వరం వచ్చేది. జాయింట్లన్నీ పీకేస్తున్నాయి అనేవాడు. చెవుల్లో హోరుమని శబ్దాలు వినిపిస్తున్నాయనేవాడు. ఒళ్లంతా ఎలర్జీలా అయి, అస్తమానం గోక్కుంటూవుండేవాడు. చాలా బాధపడేవాడు.

ఎక్కడెక్కడికో తీసుకెళ్ళారు, ఏవేవో టెస్టులు చేయించారు. అప్పుడు రెండు కిడ్నీలూ పూర్తిగా పాడయిపోయాయని తెలిసింది. ఎవరయినా కిడ్నీ దానం చేస్తే కాని ఆయుష్షు పెరగదని తేల్చి చెప్పారు డాక్టర్లు. ఎవరూ ముందుకి రాలేదు.

అదుగో సరిగ్గా అప్పుడే వనజ వాళ్ళ అమ్మ నాన్నా వచ్చారు. వచ్చి ఎటువంటి సహాయం చేయలేదు సరికదా, ఇంట్లో రభస చేశారు. రంగనాథంగార్ని నానా మాటలు అన్నారు. రంగనాథంగార్కి, రఘువీర్ ముందునుంచే రోగిష్ఠివాడని తెలిసినా, అది దాచివుంచి పెళ్ళి చేసేశారని, వాళ్ళ అమ్మాయి గొంతు కోసారనీ అభాండాలు వేసి వెళ్ళిపోయారు. మరో దారిలేక రంగనాథంగారు తన కిడ్నీలలో ఒకటి రఘువీర్‌కి మార్పిడి చేసి తన బిడ్డని రక్షించమని, డాక్టర్లని వేడుకున్నారు. అదృష్టవశాత్తు అది మ్యాచ్ అవడంతో, ఆ గండం గడిచి రఘువీర్ కోలుకున్నాడు.

అతడు కోలుకున్నాక వాళ్ళ అత్తా మామా మళ్ళీ వచ్చారు. అంతకుముందు ఏమీ జరగనట్టే, వారన్న మాటలు చేసిన చేష్టలు అన్నీ మరచిపోయి ప్రవర్తించారు. 'ఔరా! ఏమి ఈ మనుషులు!' అని ముక్కున వేలేసుకున్నాను నేను.

రంగనాథంగారు గానీ, రఘువీర్ గాని ఆ పాత విషయాలేవీ ఎత్తకుండా చాలా ఔదార్యాన్ని ప్రదర్శించారు. అలా రఘువీర్‌కి చిన్నతనంలో నయమైన జబ్బు, మళ్ళీ ఇన్నేళ్ళకి తిరగబెట్టింది. ఎన్నిసార్లు డయాలసిస్ చేసినా, ఎంత మంచి ట్రీట్‌మెంటు ఇప్పించినా, రంగనాథంగార్కి మాట దక్కలేదు. రఘువీర్‌కి నయం కాలేదు.

రఘువీర్ పోయిన దగ్గర్నుంచి వనజ తల్లిదండ్రుల రాకపోకలెక్కువయ్యాయి. రఘువీర్ పోయాక రావలసిన డబ్బులు, గ్రాడ్యుటీ, పి.ఎఫ్., పెన్షను అన్నీ వనజ చేతికొచ్చాక, ఆమెను ఈ అద్దెయింటినుంచి వాళ్ళింటికి తీసుకుపోదామని ఉద్దేశ్యం. రంగానాథాన్నేంచేస్తారో పాపం!

నక్కల్ని ఆడిపోసుకుంటారీ మనుషులు. కానీ, నక్కల్లో కూడా ఇంత జిత్తులమారి నక్కలుండవు!' అని అనుకుంది టైసన్. టైసన్‌కింకా వనజావాళ్ళ మరో ఆలోచన సంగతి తెలిసినట్టు లేదు పాపం!

సరిగ్గా అప్పుడే వనజా వాళ్ళ నాన్న వచ్చి, 'బావగారూ!' అంటూ రంగనాథం మంచానికి దగ్గరగా కుర్చీ లాక్కుని కూర్చుంటూ, మెల్లిగా మొదలెట్టాడు. రంగనాథం ఆ పిలుపుకి తాపీగా ఇటు ఒత్తిగిలి, వినసాగాడు. టైసన్ చెవులు నిక్కబొడుచుకున్నాయి.

'మీకెలా చెప్పాలో తెలియటంలేదు! చెప్పక తప్పదు! ఎంతయినా ఆడపిల్లనిచ్చుకున్నవాళ్ళం కదా! మీరేం అనుకోనంటే' అని మెల్లిగా మొదలెట్టినవాడు కాస్తా, రంగనాథం స్పందన కోసం ఆగినట్టుగా ఆగి, తను చెప్పవలసింది గబుక్కున చెప్పేశాడు –

'మా అమ్మాయిని మాయింటికి తీసుకువెళిపోదామనుకుంటున్నాం!'

రంగనాథం పెదిమలు చిన్నగా వెడల్పయాయి విరాగిలా; 'ఇది ఊహించిందే!' అన్నట్టుగా.

ఇదే మనిషి, ఇదే వనజ గురించి, ఒకప్పుడు నాతో "మీ అమ్మాయిని మీ చేతుల్లో పెడుతున్నాం. పాల ముంచినా నీట ముంచినా మీదే భారం! ఈ రోజు నుంచి తల్లీ తండ్రీ అన్నీ మీరే. ఎప్పటికయినా 'ఆడపిల్ల ఆడ పిల్లే కానీ ఈడ పిల్ల కాదు కదా!' అని అత్తవారింట్లో ఇమిడిపోయేలా విద్యాబుద్ధులన్నీ నేర్పాం. మీ తలలో నాలుకలా ఉంటుంది. కోడలయినా కూతురయినా వనజ ఇక మీ అమ్మాయే!" అన్నాడు.

'నిజమే కదా! ఆడపిల్ల ఎప్పటికీ ఆడ పిల్లే – పెళ్లయినా, కాకపోయినా, బొట్టున్నా, చెరిగిపోయినా! ఈడపిల్ల కాలేదు – ఎన్నటికీ కాలేదు! రఘువీర్ ఎంత చేసినా చెందినా, ఎన్నేళ్ళు ప్రేమానురాగాలు పంచిపెట్టినా, నేను మమతల లతలల్లినా, వాత్సల్యం చూపించినా, అమ్మానాన్నల్ని మరిపించలేము కదా! దానికి సాటేది! అందుకే వనజ ఈడ పిల్ల కాలేదు – ఆడ పిల్లే అయింది!' అని సర్దుకున్నాడు. తనని తాను సంభాళించుకున్నాడు.

వెంటనే రంగనాథం ప్రతిఘటించకపోవటంతో, వనజ తండ్రి ఒక క్షణమైనా ఆలస్యం చెయ్యలేదు. మరో మాటకి తావివ్వకుండా, అక్కడ్నుంచి 'అమ్మా వనజా!' అంటూ నిష్క్రమించాడు.

టైసన్ గతుక్కుమంది! 'రంగానాథానికసలు బుద్ధుందా! వనజ తండ్రి గోముఖవ్యాఘ్రంలా ప్రవర్తిస్తుంటే, కిమ్మనడేం? కొడుకు వలన వాసం లేకుండా పోయింది. ఇప్పుడు కోడలు వలన గ్రాసం కూడా పోతూవుంటే ఏమనడేం! చూస్తూ ఊరుకుంటాడేం! కుక్కలు కూడా నోటి దగ్గర కూడు లాగేస్తే కలబడతాయే! కనీసం గుర్రుమనొచ్చుగా! అదీ అనడు! తనలో తానే కుమిలిపోతాడు! ఏమిటీ మనిషి! అసలు మనిషేనా! కాదు! మనిషయితే ఇలా ప్రవర్తించడు. ఎంతమంది మనుషుల్ని చూడలేదు తన జీవితంలో! కానీ, ఇలాంటివాణ్ణెప్పుడూ చూడలేదు! అందుకే అనుమానం వస్తోంది! మనుషుల్లో తప్ప పుట్టాడు! ఎక్కడో ఏదో పొరపాటు జరగడం వలన ఇంకేదో జన్మెత్తబోయి, ఇలా మనిషైపోయాడు! నాచేత సయితం చేతకాని వాడనిపించుకుంటున్నాడు.' అని టైసన్ కదిలిపోయింది. వనజ తండ్రి వెళ్ళిన దిశకు కదలి పోయింది.

అసలు విషయం, దాని అంతరార్థం అర్థమయింది రంగానాథానికి – 'కంపేషనేట్ గ్రౌండ్సులో వనజకి ఉద్యోగం రావడం ఖాయమయిందన్నమాట! పోనీలే, భర్త లేకపోయినా, సంతానం లేకపోయినా, సంపదుంటుంది. ఆమె జీవితం సాఫీగా సాగిపోతే చాలు! నాలుగు డబ్బులున్నాయంటే ఎవరైనా చేరదీస్తారు, అండదండలుగా నిలుస్తారు. తల్లితండ్రిని మించిన బలమేముంది! మరో ఆధారం లేనప్పుడు, స్త్రీ చేరేది పుట్టింటికే కదా! ...'

సరిగ్గా ఇలాటి మాటలే టైసన్ చెవుల్లో పడ్డాయ్. కాకపోతే భాష వేరు, చెప్పిన విధానం వేరు. వనజ తల్లి వనజతో, "ఇక్కడ్నుంచి ఎంత వేగం మూటాముల్లె సర్దుకుని పోతే అంత మంచిది. పీడా విరగడయిపోతుంది. ఎవరి చావు వాళ్ళు ఛస్తారు! మనకేల! అద్దెలే కట్టుకుంటారో, చెట్టుక్రిందకే చేరతారో! మనకనవసరం! 'పిల్ల ముద్దు కానీ ...' అన్నట్టు, మనకు రఘువీర్తో సంబంధం కానీ, రంగనాథం సింగినాదంతో కాదు. ఆయనే లేనప్పుడు, ఇక ఇక్కడుండి నువ్వు అఘోరించేదేం

లేదు. 'తా దూర సందు లేదు మెడకో డోలు' అన్నట్లు నువ్వెక్కడకి వెళితే అక్కడకి అక్కర్లేని సంతని వేసుకు తిరగక్కరలేదు. అలా తిరగనందుకు నిన్నెవరు ఏమీ అనరు. అంత బాధపడే వాళ్ళెవరో, వాళ్ళనే చూసుకోమను ఆ దిక్కుమాలిన సంతని.

పెళ్ళయాక నిన్ను ప్రయివేటుగా పరీక్షలకి కట్టించి గ్రాడ్యుయేటవడానికి రంగనాథం ప్రేరణనిచ్చాడని పెట్టిదాన్లా మురిసిపోకు! ఆ ముసలాడికి ముందునుంచే తన కొడుకు అల్పాయుష్కుడని ఏదోవొకరోజు గుటుక్కుమంటాడనీ తెలుసు. అందుకే నీ మీద జాలి పడినట్టు, ప్రేమున్నట్టు నటిస్తే, నువ్వు 'మా మావగారంత మంచివాళ్ళు మరొకళ్ళుండరు' అని బుట్టలో పడిపోయి, 'కొడుకైనా కూతురైనా, ఇక నాదే మీ బాధ్యత మావగారు.' అని అతన్ని నెత్తిన పెట్టుకు ఊరేగుతావని, జీవితాంతం పోషిస్తావని పెధపెత్తు పేశాడు. నేను పసిగట్టలేననుకున్నాడు ముసిలి పీనుగ!

ఇప్పుడు నీకు రఘువీర్ ఆఫీసులో ఉద్యోగం వచ్చిందనీ, అంత మంచి ఉద్యోగం ఆ చదువువల్లే వచ్చిందనీ తెలిసిందో, వదలడు. తుదివరకు గుదిబండలా నిన్ను పట్టుకు వేళ్ళాడుతాడు. అందుచేత అసలు నీకు ఉద్యోగం వచ్చిందన్న విషయమే చెప్పకు. ఎలాగోలా ఆ ముసలాడికి చెప్పాల్సిందేదో మీ నాన్న చెప్పేశాడు కాబట్టి ఇక కదులుదాం. ఏది జరిగినా మన మంచికేనని, ఇక మనింటికి పోదాం.

ఒక రోగిష్ఠి వాడితో బంధం శాశ్వతంగా తెగిపోయాక, మరో రోగిష్ఠి వాడితో బంధం మనకెందుకు? ఎట్నుంచి ఏదొచ్చినా చిలుం వదలడమే గానీ, చీడ వదిలేది లేదు. మనకి ఒరిగేది లేదు. ఈ పీడనిలా వదిలేసి మన దారిన మనం పోదాం. ఒక మాట సాయమా, మనిషి సాయమా! ఏదీ లేదు! ఎందుకొచ్చిన తిండి దండగ మనకి. అదే ఒక కుక్కకి పడేశామంటే, తోకాడించుకుంటూ మన చుట్టూ తిరుగుతూ విశ్వాసంతో పడివుంటుంది. రక్షణా భద్రతా ఇస్తుంది. పుణ్యం పురుషార్థం దక్కుతాయి. మనుషులకి ఎంత చేస్తే ఎంత? చెయ్యకపోతే ఎంత? . . .' అంటోంది.

టైసన్ మనసు చివుక్కుమంది. యావత్ మనుష జాతి మీదే అసహ్యం వేసింది. 'ఛీ! పెధవ మనుషులు! పాడు మనుషులు! మనసులోవొకటి బయటకొకటి అంతా ద్వంద్వమే! అంతా బూటకమే! బతుకంతా నటనే! ప్రేమ నాటకం, పెళ్ళి బూటకం, బంధాలు బాంధవ్యాలు అన్నీ నాటకమే. తియ్యగా మాట్లాడుతూ వెనక గోతులు తియ్యడం, తడిగుడ్డతో గొంతు కొయ్యడం. పెధవ జన్మ! పాడు జన్మ! ఎందుకిలాంటి జన్మ!' అనుకుంటూ బాధగా వెనక్కి తిరిగొచ్చి రంగనాథం మంచం దగ్గర తన స్థానానికి చేరింది. రంగనాథం వైపు జాలిగా చూసింది. 'నీలాటి మనుషుల్ని మాత్రం నేను చూడలేదు రంగనాథం! మరి కథల్లో కవితల్లో ఉంటారేమో నాకు తెలీదు. అందుకే నిన్ను మనుషుల్లో జమకట్టను.' అనుకుంది.

రంగనాథం వీటన్నిటికీ అతీతంగా, బాధ గురించి ఆలోచిస్తున్నాడు. డబ్బులిస్తే చికిత్స చేసేవాళ్ళు దొరుకుతారు, సేవలు చేసేవాళ్ళు దొరుకుతారు, ఎవరు కావాలన్నా దొరుకుతారు, కానీ బాధని తీసుకునేవాళ్ళు దొరకరు! ఏమిచ్చినా దొరకరు! ఎవరి బాధ వారు అనుభవించాల్సిందే! ఇంకొకరికి బదిలీ చెయ్యలేరు! సానుభూతి ఉన్న మనుషులు, మానవత్వం ఉన్న మనుషులు మాత్రం ఇంకొకరి బాధని పంచుకోలేకపోయినా అర్థం చేసుకోగలుగుతారు! అంతే!

ఛాలెంజిలో నెగ్గాలంటే మరణాన్ని ఆహ్వానించకూడదు. అలాటి దైన్య స్థితి తనకు రాకూడదంటే తన ఆలోచనాసరళిలో మార్పు రావాలి. ఎంత దుస్థితి ఎదురైనా తలొగ్గకూడదు, ధైర్యం కోల్పోకూడదు.' అని బతకడం కోసం కారణాలు వెతకనారంభించాడు –

'నన్నంటిపెట్టుకుని నామీదే ఆశలు పెట్టుకున్న నక్షత్రం ఏనాడో పోయింది, రత్నాన్నిచ్చి రాలిపోయింది. రత్నంలాంటి వీరుడు, నా రఘువీరుడు వాలిపోయాడు. దిగద్దిగంతాలకు సాగిపోయాడు. ఆశ్రయమిచ్చిన నీడ, ఉన్న ఆవొక్క ఇల్లూ అంతకుముందే చేజారిపోయింది. కడవరకు నాతోనే ఉంటుందనుకున్న ఆరోగ్యం వక్రించి నడుమలోనే నను నగుబాలు చేసింది. నోటి దగ్గర ముద్ద, చేయి విదిలించుకుని పోతోంది. ఇంకెవరికోసం బతకాలి?'

అప్పుడు తట్టింది – 'టైసన్! టైసన్‌కోసం బతకాలి! దాని ఆలనాపాలనా చూడడానికైనా తాను బతకాలి! అది మాత్రం ఎన్నాళ్ళు బతుకుతుంది? అసలు భగవంతుడు మనిషికి అనవసరంగా ఎక్కువ ఆయుష్షు ఇచ్చాడేమో! యవ్వనం అయిపోగానే పరిసమాప్తి చేస్తే పోలా! అలా అయితే ఇన్ని బాధలు, వ్యథలు ఉండవు కదా! మళ్ళీ జన్మంటూ ఉంటే, కరుణించి మనిషి జన్మ మాత్రం ఇవ్వకు. టైసన్‌లాటి కుక్కజన్మ ఇయ్యి భగవంతుడా!' అనుకున్నాడు. మళ్ళీ, 'టైసన్‌ను వనజ తీసుకెళ్ళదా! తీసుకెళిపోతే?' అని అనుమానం వచ్చింది. అప్పుడే మరో బలమైన కారణం కోసం వెతుకుదాం! వాళ్ళ మనస్తత్వాన్ని బట్టి, వాళ్ళు టైసన్ని తీసుకెళ్ళేలా లేరు. చూద్దాం! ఆ విషయం కూడా తెలిపోతుంది. అప్పుడే ఆలోచిద్దాం!' అని ఒక నిర్ణయానికొచ్చి నిశ్చింతపడ్డాడు.

టైసన్ మనసు మనసులో లేదు. ఎంత వద్దనుకున్నా అవే ఆలోచనలు కందిరీగల్లా తరుముతున్నాయి. నాకు మాత్రం మరో జన్మంటూ ఉంటే మానవజన్మ మాత్రం ససేమిరా వద్దు. దానికంటే కుక్క జన్మే నయం! నాలాటి పెంపుడు కుక్క జన్మ మాత్రం కాకూడదు. పెంపుడు కుక్కయితే దివారాత్రులు గూర్ఖా పని చెయ్యాలి, వారి టైమింగ్స్ ప్రకారం నడచుకోవాలి, వినోదపరచాలి. బతుకంతా బందిఖానావే. ఇంకొకళ్ళ చెప్పుచేతల్లో ఉండాలి. వారికనుగుణంగా మెలగాలి. వారినే అంటిపెట్టుకుని ఉండాలి. వారికిష్టమైనట్లే ప్రవర్తించాలి. వారు పెట్టేదే తినాలి. అన్నీ బంధనాలే, సంకెళ్ళే! ఛీ వెధవ బతుకు! నాకంటే ఊరకుక్కే నయం! స్వతంత్రం ఉంటుంది. ఎక్కడ కావాలంటే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు, ఎలా కావాలంటే అలా ఉండొచ్చు.'

ఇంతలో ఎవరో ప్యాకింగ్ ఏజన్సీ వాళ్ళు కాబోలు వచ్చారు. 'వనజగారిల్లిదేనాండీ?' అని అడిగారు. వారి గొంతు విని వనజ లోపల్నుంచి వచ్చింది. వాళ్లకి ప్యాక్ చెయ్యాల్సిన హోమ్ థియేటర్, ఫర్నీచర్, ఫ్రిజ్, వగైరాలన్నీ చూపిస్తోంది. ఇంతలో ఆమె తండ్రి కూడా హాల్లోకొచ్చి వనజతో టైసన్ గురించి ఏంటాలోచించావు? అది మాయింట్లో ఉండడానికి వీలవదని చెప్పాను కదా!' అన్నాడు.

ఆమె చాలా సునాయాసంగా, అందులో పెద్ద ఆలోచించాల్సిందేముంది నాన్నా! ఒకతనికి చెప్పాను. అతడు రేపొచ్చి తీసుకెళిపోతాడు.' అంది. 'ఎంతకి?' అనడిగాడు తండ్రి.

'ఈ ముసలి కుక్క ఎవరికీ అక్కర్లేదు. అమ్ముదామంటే ఎవరూ కొనరు, దమ్మిడీ రాదు! ఈ వయసులో దీన్ని పెంచడం తిండిదండగని, పెంచుకోడానికి ముందుకు రారు. ఎలాగోలా వదిలించుకోవడమే! విదిలించుకోవడమే! అంతే!' అంది.

'అంటే!!! ...' అని ఆశ్చర్యపోతూ, రంగనాథంకి తమ సంభాషణ వినిపిస్తోందని సడన్‌గా తట్టి, అలా అర్ధోక్తిగా ఆపేశాడు.

రంగనాథం మనసు కలుక్కుమంది. ఒక్కసారిగా పునాదులు కదిలినట్టయింది. ఐదు దశాబ్దాల క్రితం ఒక ముసలతనన్న మాటలు – 'చూద్దాం! నా వయసొచ్చాక, ఏమంటావో! తనదాకా వస్తే కాని తగువు తెలీదని, నీకే తెలుస్తుంది. అప్పటికి నేనుండను. కానీ, ఆరోజు, తాతయ్యా నువ్వన్నదే కరెక్టు. నేను ఓడిపోయాను. నువ్వే గెలిచావు. ఇంకొద్దీ జన్మ! ...' అని గింగురుమన్నాయి.

అంతే!

అకస్మాత్తుగా శ్లాబ్ అదిరిపోయేలా 'వీల్లేదు!' అని అరిచాడు, రంగనాథం. ఆ అరుపుకి గబుక్కున గదిలోంచి బయటకు వచ్చింది వనజ తల్లి. ఆఫ్ట్రాల్ ఒక కుక్క గురించి అతడంతలా స్పందించాడేంటని అయోమయంగా అతడి వైపే చూస్తూ ఉండిపోయారు వనజ, వనజ తండ్రి.

పొద్దున్నించి రాకుండా కనికరించిన గుండెనొప్పి ఇప్పుడు కనికరించలేదు రంగనాథాన్ని. ఒక్క ఉదుటున తన్నుకొచ్చింది. ఛాతీ పట్టుకొని 'నేను ఓడిపోలేదు' అని అతికష్టం మీద అస్పష్టంగా అని వెనక్కి ఒరిగిపోయాడు, రంగనాథం. రంగనాథం ఏమిటి గొణుక్కున్నాడో అర్థమవక తిరిగి లోపలకి వెళిపోయారు హాల్లోకి వచ్చినవాళ్ళు.

టైసన్ అప్రతిభురాలై రంగనాథం వైపే చూస్తూ ఉండిపోయింది. దాని మనసులో ఎన్నో భావాలు. మనుషులకి చెప్పుకోలేని ఎన్నో బాధలు. 'నాకసలు ఏ జంతువు జన్మగాని పశువు జన్మగాని వద్దే వద్దు! ఈ మనసులేని మనుషుల మధ్య బ్రతికేకంటే, మనుషుల కంటపడని ఏ రాయినైనా రప్పనైనా ఫరవాలేదు. అసలు నాలాటి జీవాలకి చాలామంది మనుషుల్లాగా మనసు లేకుండా చెయ్యి భగవంతుడా! అది ఉండడం వల్ల కదా, ఇంకొకరి గురించి ఆలోచనలు, ఆందోళనలు, బాధలు. మనసనేదే లేకుంటే సరి! ఏ గొడవా ఉండదు! ఎవరినీ పట్టించుకోనక్కరలేదు, ఎవరేమన్నా పట్టించుకోనక్కరలేదు. జన్మనేదే లేకుంటే అంతకు మించినది లేదు. ఈ కుళ్ళు కుత్సితాలు, దోపిడీలు దురంతాలు ఏవీ చూడక్కర్లేదు. చూసీ బాధపడక్కర్లేదు. భగవంతుడా నువ్విచ్చిన జన్మ నువ్వే తీసుకో! ఈ జన్మ నాకొద్దు!'

'అమ్మా! వనజమ్మగారూ!' అంటూ టైసన్ని తీసుకుపోవడానికి మ్యునిసిపాలిటీ మనిషి లోపలకి వచ్చాడు. వనజ దిగ్భ్రమలో ఉంది. రంగనాథం మంచానికి దగ్గరగా కాళ్ళవైపు పడివున్న టైసన్నే చూస్తోంది.

వనజ స్పందించేలోపు, ఆమె తండ్రి, ఆ వచ్చిన ఆసామీతో, 'నీకు విషం డబ్బులు ఆదా అయ్యాయి. ఇక సింపుల్‌గా టైసన్ని ఈడ్చుకెళిపోవడమే!' అన్నాడు.

ఆ వచ్చిన ఆసామీకేం వినపడ్డం లేదు.

అతడి దృష్టి నిబ్బరంగా గుండెలమీద చెయ్యి వేసుకుని, దీర్ఘనిద్రలోవున్న రంగనాథంపై నిలచిపోయింది.

వృద్ధుల జీవితాలపై రాసిన కథ "విశాల భారతి మాసపత్రిక" ఏప్రిల్ 2011 లో ప్రప్రధమంగా ప్రచురించబడింది.

❖❖❖❖❖



మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

❖❖❖❖❖

WESTMEAD
DOCTORS



## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

# భజగోవిందం, భజగోవిందం, గోవిందం భజ మూఢమతే!

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

అతడు ఏకాంతస్థలంలో కనులు మూసుకొని ధ్యానమగ్నుడై వున్నాడు.

అలా ఎన్ని రోజుల నుంచి, లేక ఎన్ని సంవత్సరాల నుంచి వున్నాడో తెలియదు.

కాని ఒక శుభసమయాన పరమాత్మ ప్రత్యక్షమైనాడు.

అతడు కనులు తెరిచి పరమాత్మను దర్శించుకున్నాడు. అతడి వదనంలో ఏ విధమైన భావాలు ప్రస్ఫుటం కాలేదు. సంతోషం లేదు, సంభ్రమం లేదు. నిర్వికారంగా పరమాత్మ కేసి చూసాడు.

పరమాత్మ అడిగాడు, 'భక్తా! నీ తపస్సుకు మెచ్చాను. నీకేమి కావాలో కోరుకో.'
అతడన్నాడు, 'నాకేమీ అక్కర్లేదు. అసలు నువ్వు ప్రత్యక్షం కావాలని కూడా నేను కోరుకోలేదు.'

'మరి ఇన్ని సంవత్సరాలుగా నన్నెందుకు తలుచుకుంటున్నావు?'

'నేను నిన్ను తలుచుకోటల్లేదు. ధ్యానించుకుంటున్నాను.'

'ఎందుకు?'

'ఎందుకూ లేదు.'

'సంతోషం నాయనా! నీకు మోక్షాన్ని ప్రసాదించనా?'

'మోక్షం ప్రసాదించమని అడగడం కూడా కోరికే కదా స్వామీ? అసలు నేను నిన్నేమీ కోరటల్లేదు. నాకేమీ అక్కర్లేదు.'

పరమాత్మ మందహాసం చేసాడు.

అతడిలోని జీవాత్మ అనే దివ్యజ్యోతి చూస్తూండగానే భవబంధాలను, జనన, మరణాలను దాటుకుని పరమాత్మలో లీనమయిపోయింది.

❖❖❖❖❖





❖❖❖❖❖




| Name | Contact no. | Name | Contact no. | Name | Contact no. | Name | Contact no. |
|---|---|---|---|---|---|---|---|
| Shoba Vennelakanti | 0409420097 | Neeraja Nambur | 0406284318 | Lakshmi Theertham | 0402345007 | Bhanu Varanasi | 0404526786 |
| Vani Motamarri | 0418184111 | Susheela Ayalasomayajula | 0423684465 | Sangita Sagi | 0421640719 | Jyothi Voleti | 0411887462 |
| | | Sasikala Raghavulu | 0413328763 | Malathi Pola | 0469304247 | | |

❖❖❖❖❖







❖❖❖❖❖

# దూరపు కొండలు నునుపు

శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ





దూరపు కొండలు నిజంగా నునుపుగా ఉంటాయా? ఏమో ......
దూరంగా కనిపించే కొండలు నునుపు కనిపించవచ్చు ఏమో మరి! అయితే నిజజీవితంలో మనకి దగ్గరగా లేకుండా దూరంగా ఉండేవన్నీ ఎత్తు పల్లాలేమీ లేకుండా నునుపుగానే ఉంటాయి కదా!

మనకి కనిపించే అందమైన జంట ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉన్నారు అనుకోవచ్చు. కానీ లోగుట్టు పెరుమాళ్ళకెరుక. వాళ్ళ మధ్య దాగిఉన్న సాధకబాధకాలు, పొరపొచ్చాలపై వారి 'చిరునవ్వు' అనే పొర కప్పేసి ఉండవచ్చు.

ఎన్నో ఎల్లలు దాటి ఇండియా ని వదిలి వచ్చిన ప్రవాస భారతీయుల గురించి వారి బంధువులు, స్నేహితులు అనబడే వారందరూ వాళ్లను చూసి ఈర్ష్య చెందవచ్చు. Enjoying life, full of roses. ఇంద్రలోక భోగాలు, భాగ్యాలన్నీ అనుభవిస్తున్నారు. Very lucky fellows అని వారంతా భావించవచ్చు.
కానీ డాలరు సంపాదించటంలో ఎంత కష్టనష్టాలను ఓర్చుకుని, మానసిక ఆనందాలను త్యాగం చేస్తున్నారో అనుభవించే వ్యక్తికే ఎరుక.

సరిగ్గా నా మనసులో ఆలోచనలు ఇలా మెదులుతూ ఉండగా, నా ఆలోచనలకి ప్రతిరూపంగా సింగపూర్ ట్రాన్సిట్ లో చతికిలబడి విశ్రాంతి తీసుకుంటున్న నాకు రెండు కుటుంబాలు కనిపించాయి. వారిసంభాషణ నా ఆలోచనలకు అద్దం పడుతూ ఎంతో ఆసక్తిని రేపింది. సంభాషణలోకి వెడితే పూర్వాపరాలు ఏమిటంటే......

"అరె! తెలుగు మాట్లాడుతున్నారు. మీరు ఎక్కడికి వెళుతున్నారు?"

చిరునవ్వుతో "భారతదేశానికి వెడుతున్నామండీ! మరి మీరు?"
"మేము మొదటిసారి ఇండియా వదలి అమెరికా వెళుతున్నాము."

"మేము అమెరికాలో 10 సంవత్సరాలు ఉండి, యాంత్రికమైన జీవనానికి విసుగుచెంది, పూర్తిగా భారతదేశంలోనే స్థిరపడిపోదామని నిర్ణయించుకుని, వెళ్ళిపోతున్నాం".

ఇంకా రెండు కుటుంబాలు చాలా విషయాలు మాట్లాడుకుంటున్నాయి. కానీ అవేమీ నా చెవిన పడకుండా మనసు మళ్ళీ ఆలోచన పథంలోకి వెళ్ళింది.

భారతావనిలో ఉన్న ప్రతి వారికి విదేశం వెళ్లే అవకాశం రాకపోవచ్చు అది అందని ద్రాక్షపండుగా అనిపిస్తూ, కొంతమందికి అసహనాన్ని కలుగచేయవచ్చు. కొంతమందికి విదేశంలో ఉద్యోగం వచ్చినా, నావారిని అందరినీ వదులుకుని వెళ్ళాలా?

ఇక్కడ నౌకర్లు, చాకర్లు, లంకంత ఇల్లు ఉండగా, వేరే డాలర్లేలా! అని పెద్దవారు నచ్చచెప్పటంతో అక్కడితో ఆగిపోవచ్చు. లోకజ్ఞానం, పెద్ద చదువులు, ఇండిపెండెన్సీ, పాశ్చాత్య వ్యామోహం ఇలా కారణాలు ఏమైనా కానీ అటు ఇటు రాకపోకల పేరుతో గ్లోబలైజేషన్ ప్రబలిపోయి రాను రాను భారతదేశంలోనే పాశ్చాత్య పోకడలు, విదేశాలలో భారతీయత కలగాపులగం కావడంలేదా? స్వంతదేశంలో సహజంగా అబ్బిన సంప్రదాయాలను వెంట తెచ్చుకుని భారతీయ సంతతి పూ పరిమళాలను వెదజల్లుతుంటే, మరో ప్రక్క భారతదేశంలో మీడియాలో, టివి లలో, యువతరం భారతీయ సంప్రదాయాలను ప్లాస్టిక్ పూల మాదిరిగా ప్రవచనాల మేరకే పరిమితం చేసి, పబ్ సంస్కృతివైపు పరుగులు పెడుతున్నారా?

ఇండియాని వదిలి మొదటిసారి విదేశీ గడ్డ మీద అడుగు పెట్టే వారు ఆంధ్రా ఆవకాయ, అరిసెలు, తెలుగు సంస్కృతి అక్కడ దొరకవు కదా! అని ఆబగా సూట్ కేస్ లో సర్దుకుని వెళ్లేవారు ఇటునుంచి ఐతే, అటునుంచి మళ్ళీ ఎన్నో రోజులు, నెలలు, సంవత్సరాల తర్వాత ఇండియా వెడుతున్నాము. మన వారందరికీ విదేశీ రుచి, వాసనలు చూపించాలి అనుకుంటూ ఎన్నో కానుకలు మరెన్నో ఖరీదైన ఎలక్ట్రానిక్ వస్తువులు ఇంకా విదేశీ వస్త్రాలు ఇలా ఎన్నో ....... లగేజి లో సర్దుకుని సురక్షితంగా అన్నీ వచ్చాయా... లేదా అని చూసుకుంటూ, పుట్టిన గడ్డపై అడుగుపెట్టిన వారితో అంతర్జాతీయ విమానాశ్రయం ఎంతో కోలాహలంగా వుంటుంది మరి.



అయితే మన ఇండియా సరిహద్దు రేఖలను ఆనుకుని ఉన్న హిమాలయ పర్వతాలు నునుపుగా ఉన్నాయా? లేక భారతదేశ నదులు, ఎల్లలు, సప్తసముద్రాలు దాటి విదేశాలకు వలసిపోతున్నవారికి అక్కడ అమెరికాలోని McKinley mountains లేదా ఆస్ట్రేలియాలోని Blue mountains ఎంతో నున్నగా, సుందరంగా మనకు కనిపిస్తున్నాయా?
నాలో అంతర్మధనం కొనసాగుతోంది.

**దూరపుకొండలలోని నునుపు పర్వతాల్లో లేదు.**

**మన మనసు పొరలలోనే మనకు తెలియనంత లోతులో దాగి ఉంది నునుపుతనం.**

మనం మన సొంత గడ్డ భారతదేశంలో ఉన్నా, మరి ఎక్కడున్నా గానీ మానసిక తృప్తి, ప్రశాంతత అన్నది ఎంతో ముఖ్యం. అనుకున్న లక్ష్యాలను సాధించి, గమ్యాన్ని చేరినప్పుడు, మనిషిగా పుట్టి ఉన్నత పదవులు అందుకున్నప్పుడు, కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నాను అనే ఆనందం తృప్తి మరింకేమీ ఇవ్వలేవు. అవకాశాలు ఉన్న చోటికి వెతుక్కుంటూ వెళ్లి, అది పుట్టిన మాతృగడ్డ కావచ్చు లేదా అన్ని సౌకర్యాలు, సదుపాయాలను సమకూర్చే మెట్టినిల్లైన విదేశీగడ్డే కావచ్చు.

కుటుంబ బాధ్యతలు, బాంధవ్యాలు, పరిస్థితులకనుగుణంగా నిర్ణయాన్ని తీసుకున్ననాడు, మనకు దగ్గర్లోనే ఉన్నవన్నీ ఎంతో ఆనందాన్ని ఇవ్వవచ్చు. పట్టుదలతో, వారి మేధస్సుతో ప్రపంచంలో కీర్తి పతాకాన్ని ఎగురవేయటానికి వెళ్లిన భారత మాత ముద్దు బిడ్డలు ఎంతమంది లేరూ!

మన ఉన్నతికి మూలబిందువైన మాతృక భారతీయ తత్వాన్ని మరువకుండా, ఘనమైన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విడవకుండా భారతీయ రక్తంతోనే విదేశీ గడ్డపై జన్మించే పసిడి గులాబీ మొగ్గలైన చిన్నారులకు అందిస్తే, దూరపు కొండలే కాదు అన్ని కొండలు నునుపే మరి!

❖❖❖❖❖




❖❖❖❖❖

తన స్వంత దస్తూరిలో ఉన్న అందం, ఆనందం, డైరీల ప్రాముఖ్యత, సంపాదకీయంలో చక్కగా వ్రాసారు. పెన్ను, పుస్తకం పట్టుకున్నప్పుడు, చేతినుంచి మెదడుకు సంకేతాలు వెళతాయని అవి మెదడులో అంతర్లీనంగా చేరుకుంటాయని చెప్పిన విధానం బాగుంది. అందుకేనేమో చిన్నతనంలో ఇంపోజిషన్ రూపం లో అన్నిసార్లు రాయించేవారు. టెక్నాలజీ వాడకంలో పలక, బలపం మరుగున పడకూడదనే మీ సూచన బాగుంది. ప్రతి మాటకు అర్థం చెపుతూ పెయ్యేటి రంగారావుగారు భగవద్గీతను చక్కగా విశ్లేషిస్తున్నారు. మనకు తెలియకుండానే జరగబోయేది నోటి నుండి ఎలా వస్తుందో బాగా చెప్పారు. ముక్కోటి ఏకాదశి విశిష్టత, విజయగారి మాధుర్యత బాగున్నాయి. పెయ్యేటి రంగారావుగారి "చిత్తగించవలెను" లో పరాంకుశం చేసిన సహాయం అతన్ని ఎలా శిక్షించిందో వ్యంగంగా బాగుంది.

పెయ్యేటి శ్రీదేవిగారి "ఊ.. ఉక్కూ..ఉంగా" చాలా బాగుంది. ఫేస్ బుక్ పోస్ట్ లను వ్యంగీకరిస్తూ, చిన్న పిల్లలు ఎలా మాట్లాడుకుంటారో, ఆవిడ ఊహా కల్పన మరో సృష్టిలా అనిపించింది.

రాచకొండ మల్లికార్జునరావుగారి "వధువు కావలెను" ఆలోచనాత్మకం గా ఉంది. శ్రీమతి డి. కామేశ్వరిగారి గీతోపదేశం లో "చట్టాలు సవరించి రాయాలి" అంటూ ఇచ్చిన సందేశం బాగుంది.

స్వామి వివేకానంద మాటలు గుర్తు చేస్తే మత తత్వం, మూఢభక్తి మనిషిలోని మానవత్వాన్ని ఎలా పారద్రోలుతుందో గుర్తు చేసిన విధానం బాగుంది. "నీలో ఏముంది" తెలుసుకో అని బాగా చెప్పారు.

ఆద్యంతం చదివించిన "వాహిని" సర్వాంగ సుందరంగా ఉంది.

శ్రీమతి షామీరు జానకీ దేవి, హైదరాబాదు.

❖❖❖❖❖



**Dr. Murali Thiruvengadam**
MBBS, FRACGP

Principal GP, Conjoint Lecturer
Western Sydney University

Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam

RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE

P: (02)88891383 | F: (02)86254326

# Bulk Billing

OPEN 7 DAYS

New Medical Centre at
## Quakers Hill

Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm

G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763

88891383
Fax: 86254326

www.railwayroadmedical.com.au


❖❖❖❖❖

# అమ్మమ్మ చెప్పిన కథ

పెయ్యేటి శ్రీదేవి

'పొద్దస్తమానూ తిని తొంగుంటే మడిసికి గొడ్డుకీ తేడా ఏటుంటది? మడిసన్నాక కాసింత కలాపోసనుండాలి.' అని ముత్యాలముగ్గులో రావు గోపాలరావు అన్నట్టు కళాపోషణ ఎటూ లేదు. కాస్త పనిలో సాయమన్నా చెయ్యండి. ఎలాగూ రిటైరయ్యారుగా? రేపు అమెరికా నించి, లండన్ నించి అబ్బాయి, అమ్మాయి, అల్లుడు, కోడలు, మనవలు, మనవరాళ్ళు వస్తున్నారు. మీ రెండో కూతురు శ్రావ్య పెళ్ళి ధర్మమా అని ఇన్నాళ్ళకి వాళ్ళందరూ వస్తోంటే ఏ పనీ లేకుండా దర్జాగా పొద్దస్తమానూ టి.వి.లో క్రికెట్ చూస్తూనో, పేపరు చదువుతూనో, లేక కంప్యూటర్‌లో ఛెస్ ఆడుతూనో కాలక్షేపం చేస్తున్నారు. మిన్ను విరిగి మీద పడ్డా, భూకంపాలొచ్చినా మీకు టెన్షననేదే వుండదు. పెళ్ళి దగ్గర పడుతోంది. ఇంటికేం కావాలో, ఏవేం పన్లు చేయాలో చూసుకోవల్సిన బాధ్యత లేదు.'

'ఎంత మాటన్నావు చంద్రకళా! నిత్యం నీ మోముపై చెరగని చిరునవ్వుతో కళకళలాడే నీ అందమైన రూపం చూసే కదా, నిన్ను చేసుకున్నాను? ఇక నాకిష్టమైన పేరు చంద్రకళ అని పెట్టుకున్నావు. నాకిష్టమైన త్యాగరాజ కీర్తన 'నగుమోము కనలేని' పాడి నీ కంఠమాధుర్యంతో బుట్టలో పడేసావు. నిన్ను కట్టుకున్నప్పట్నించీ నీ పోషణభారం నాదే కదా? నేనూ మడిసినే. గొడ్డుతో పోల్చి నాకు కళాపోషణ లేదంటావా చంద్రకళా? ఇదన్యాయం! నీకు ఎన్ని నగలు చేయించానూ! నువ్వు ఎల్లప్పుడు ఎంత పని చేసినా నలగని చీరతో, చెరగని చిరునవ్వుతో నా కంటికెప్పుడూ అందంగా కనిపించాలని ఎన్ని మంచి మంచి జరీచీరలు కొంటున్నాను? వంట చేస్తూ కూడా నీటుగా తల దువ్వుకుని, జరీచీరలే కట్టుకోమన్నాను. చేతినిండా బంగారుగాజులు, మెడలో చంద్రహారం వేసుకుని, ఎప్పుడూ లక్ష్మీదేవిలా కళకళలాడుతూ వుండాలనే కదా, నీకింత కళాపోషణ చేస్తున్నాను? పనిలో సాయం అంటావా, అది మన వల్ల కాదు. పొద్దస్తమాను నువు చేసే ఇంటెడు చాకిరీకి నే చేసే ఉడత సాయం ఏమూలకోయ్? ఐనా నువ్వింక పన్లు చెయ్యద్దు. అరవై ఏళ్ళు వచ్చాయి. హాయిగా ఇంటో కూచోమనే కదా, ఆఫీసువాళ్ళు రిటైర్మెంట్ ఇచ్చారు? నువ్వేమో ఇంటో ఊరికే వున్నానని సాధిస్తావా చంద్రకళా?'

'హు! మీ మాటల చమత్కారానికి నే సమాధానం చెప్పలేను బాబూ! ఏ వయసుకి తగ్గట్టు ఖరీదైన చీరలు, నగలు బాగానే చేయించారు. ఎంత పని చేసినా మంచి మంచి జరీచీరలు కట్టుకుని, నిత్యం మెడలో రాళ్ళ లాకెట్టుతో వున్న మూడు పేటల చంద్రహారం, జిగినీగొలుసు, చేతుల నిండుగా బంగారుగాజులు, సిగలో బంగారు రాళ్ళ పువ్వు, పువ్వుల చెండు పెట్టుకుని, నిత్యం చెరగని చిరునవ్వుతో, నలగని చీరలో కళకళలాడుతూ, లక్ష్మీదేవిలా కనిపించాలంటారు. ఒక్క కిరీటం తక్కువ! కమలంలో కూచుని కిరీటం పెడితే అచ్చం లక్ష్మీదేవిలాగే వుంటావోయ్ అంటూంటారు. నన్ను మహారాణిలా పువ్వుల్లో పెట్టి చాలా బాగా చూసుకున్నారు. అందులో సందేహం లేదు. ఎప్పుడూ నగలు పెట్టుకుని, మంచి మంచి చీరలు కట్టుకుని, చెరగని చిరునవ్వుతో పని చెయ్యమంటారు. పైకి నవ్వుతూ తిరిగినంత మాత్రాన ఆరోగ్యంగా వుండచ్చు అనుకుంటారు. కాని నాకూ చేసే ఓపికుండాలి కదా? మీకంటే రిటైర్మెంట్ ఇచ్చారు. నాకు నా మొగుడు రిటైర్మెంటు ఇవ్వలేదే! ఓమూల మోకాళ్ళ నెప్పులూ పట్టుకున్నాయి.'

'బాధ పడకు చంద్రకళా! నీకూ అరవై ఏళ్ళు రాగానే రిటైర్మెంట్ ఇచ్చేస్తా. సరేనా?'

'అప్పుడు మీరు వంట చేస్తారా?' ఆత్రంగా అడిగింది చంద్రకళ.

'కాదు. అప్పుడు వంటమనిషిని పెడతాను.'

'హు! మనిద్దరికీ వయసులో ఆరేళ్ళు తేడా? ఎప్పుడో అరవై ఏళ్ళు వచ్చాక వంటమనిషిని పెట్టే బదులు ఆ పెట్టేదేదో ఇప్పుడే పెట్టచ్చుగా? హు, మగబుద్ధి, మొగుడు బుద్ధి అంటే ఇదే! 'మొగుడూ పెళ్ళాలూ సమానంట! మొగుడు ఎక్కువ సమానంట.' అని మిస్టర్ పెళ్ళాం సినిమాలో అన్నట్టు అలా వుంది మీ ధోరణి. 'కళ్ళకి చత్వారం వచ్చి కళ్ళజోడు పెట్టుకున్నంత మాత్రాన బాధ వస్తే కన్నీళ్ళు కళ్ళకొస్తాయి గాని కళ్ళజోడుకొస్తాయా? నగలు, మంచి చీరలు కట్టుకుని మీకు భయపడుతూ పైకి నవ్వుతూ తిరిగినంత మాత్రాన శరీరానికి అనారోగ్యం చెయ్యకుండా వుంటుందా? ఓపి కెన్నాళ్ళుంటుంది? ఐనా ఎవరి వంట ఒక పట్టాన మీకు నచ్చదాయె. వంటమనిషిని పెట్టినా కూరలు నన్నే చెయ్యమంటారు. ఇహ ఆ కాడికి వంటమనిషెందుకు? డబ్బు దండగ!

'ఏమిటోయ్ అలా సాధిస్తున్నావు? పోనీ రేపే వంటమనిషిని ఏర్పాటు చెయ్యనా?'

'అబ్బే, వద్దులెండి. నేనే తిప్పలు పడతాను.'

చంద్రకళ భర్తకి వినపడకుండా మనసులో అనుకుంది.

తన ఆరోగ్యమూ అంతకంతకు క్షీణిస్తోంది. అనారోగ్యాన్ని అణిచిపెట్టుకుని, నవ్వుతూ కనిపించకపోతే ఏం తంటాయో అని, మంచి చీరలు కడుతూ, పైకి నవ్వుతూ ఇంటెడు చాకిరీ చేసుకు పోవడమే ఆవిడ కర్తవ్యం. ఒకసారి ఒంట్లో బాగుండక మామూలు చీర కట్టుకుని నీరసంగా కనిపిస్తే, 'ఏమిటీ, అలా వున్నావు? త్వరగా తయారవు. సినిమాకెడదాం. అందుకే ఎప్పుడూ నీటుగా వుంటే బైటికెళుతున్నప్పుడు ప్రత్యేకంగా గంటలు గంటలు తయారవక్కర్లేదు కదా?' అన్నారు. ఇక తనకి ఒంట్లో బాగాలేదన్న విషయం చెప్పే అవకాశం లేకపోవడంతో, పైకి నవ్వు పులుముకుని బయలుదేరింది.

ఇక ఎప్పుడూ ముస్తాబయి వుంటే చుట్టుపక్కలవాళ్ళు 'ఎక్కడికన్నా బయలుదేరుతున్నారా?' అని అడుగుతుండేవారు. అందుకే ఎప్పుడు అనారోగ్యం చేసినా బైటికి చెప్పుకోకుండా మనసులోనే మథనపడుతూ, పైకి లేని నవ్వు తెచ్చిపెట్టుకుని వెళ్ళమారుస్తుండేది.

ఆరోజు మనవలకి, మనవరాళ్ళకి చక్కిలాలు, అరిసెలు, సున్నుండలు చేసి స్టీలుడబ్బాల్లో పెట్టింది. ఇల్లంతా నీటుగా సర్దింది. ఇంటికి తోరణాలు కట్టింది. పెయింటర్ చేత గడపలకి రంగులేయించి, బొట్లు పెట్టించింది. ఇల్లంతా పెయింటుతో ముగ్గులు పెట్టింది. రెండో కూతురు శ్రావ్య పనిలో తల్లికి సాయం చేసింది. రాత్రి భోజనాలయ్యాక వంటిల్లంతా సర్ది అలిసిపోయి ఆదమరిచి నిద్రలోకి జారుకుంది. భర్త రాఘవరావు, 'అయ్యో పాపం, పని చేసి అలిసిపోయింది' అనుకుని ఆవిడ కాళ్ళు నొక్కుతూ కాళ్ళకి నెప్పుల మందు రాసాడు.

మర్నాడు అమెరికా నించి, లండన్ నించి అబ్బాయి, అమ్మాయి, అల్లుడు, కోడలు, మనవలు, మనవరాళ్ళు శ్రావ్య పెళ్ళికి నెల ముందునించి వచ్చారు. శ్రావ్య చంద్రకళగారి రెండో కూతురు. మొదటబ్బాయి, కోడలు, ఏడేళ్ళ

పిల్లాడు రవి, నాలుగేళ్ళ కూతురు రమ్య లండన్‌లో వుంటారు. కూతురు దివ్య, అల్లుడు, ఐదేళ్ళ కూతురు వసంత, మూడేళ్ళ కొడుకు కిరణ్ అమెరికాలో వుంటారు. మూడోది శ్రావ్య. శ్రావ్య పెళ్ళికి అందరూ నెల ముందే వచ్చారు కాబట్టి పెళ్ళైపోగానే అందరూ వెళిపోతారు.

రాత్రి అందరి భోజనాలూ అయ్యాక పిల్లలందరూ అమ్మమ్మ చుట్టూ చేరి కథ చెప్పమన్నారు.

కిరణ్ పరిగెత్తుకుంటూ వచ్చి గడప తగిలి పడ్డాడు.

వెంటనే 'అయ్యో, పడ్డావా అమ్మా!' అంటూ శ్రావ్య ఓదారుస్తూ వాడిని ఎత్తుకోబోతే, అంతవరదాకా తను పడడం ఎవరూ చూడలేదులే అని ఊరుకుంటే, శ్రావ్య ఓదార్పుకి బిక్కమొహం పెట్టి, ఏడుపు లంకించుకుని, 'ఛీ, ఇక్కడ అడ్డంగా ఈ ఎల్లోకలరు ఉడ్డెందుకు పెట్టారు? మా అమెరికాలో అయితే ఇలాంటివి అడ్డంగా వుండవు. ఫ్లోరంతా చాలా సాపుగా వుంటుంది.' అంటూ మళ్ళీ ఏడుపు మొదలెట్టాడు.

'శ్రావ్యా! నీ ఓదార్పు యాత్ర కట్టిపెట్టి ముందు వాడ్ని దింపవే. ఓమ్మా, ఏమ్మా అంటే ఏమీ లేనిదానికి ఇంకా బిక్కమొహం పెట్టి ఏడుస్తాడు. ప్రతి చిన్న విషయానికీ ఓదారుస్తూ పోతే, ఇంక నాకు పొద్దస్తమానూ వాడితోనే సరిపోతుంది. ఇలా అయితే సెన్సిటివ్‌గా తయారవుతాడు.' అంది కిరణ్ తల్లి దివ్య.

'అమెరికాని నువ్వు కట్టించావేమిటిరా, మా అమెరికా అంటున్నావు? ఐనా అది ఉడ్డేమిటిరా?, గడప అనాలి. మీ అమెరికా వాళ్ళని చూసి ఇప్పుడు ఇక్కడా గడపల్లేకుండా ఇళ్ళు కడుతున్నారు. గడపంటే లక్ష్మీదేవి. చెక్క అనకూడదు. ఐనా నీకు నడవడం సరిగా రాక పడిపోయి, గడప అడ్డంగా వుందని ఏడుస్తావేరా వెర్రినాగన్నా? సరే, త్వరగా రండి, కథ చెబుతా.' అంది చంద్రకళ.

కథ అనేసరికి గమ్మున ఏడుపాపి, శ్రావ్య చేతుల్లోంచి కిందకి దిగి పరిగెత్తుకుంటూ వెళ్ళి చంద్రకళ ఒళ్ళో కూచున్నాడు.

చంద్రకళ చెప్పడం మొదలు పెట్టింది.

'అనగనగా ఒక రాజు. ఆ రాజుకి ఏడుగురు కొడుకులు.

'ఆ, ఏముందీ, ఆ ఏడుగురూ వేటకెళ్ళారు. ఏడు చేపలు తెచ్చారు. ఒకటి ఎండలేదు......'

ఇలా పిల్లలు మిగిలిన కథ చెబుతూ, 'ఇదేగా నువ్వు చెప్పేది? ఈ కథ వెబ్‌కామ్‌లో బోల్డుసార్లు చెప్పావు. చెప్పిన కథ చెప్పకుండా కొత్త కథ చెప్పు నానమ్మా' అన్నారు.

'ఐతే సీతారాముల కథ చెబుతా.'

'అది అసలొద్దు. మాకు రాములోరు, సీతమ్మగారి కథలు బాగా తెలుసు. అక్కడ గురుకులంలో చెబుతారు. పైగా 'లవకుశ', 'శ్రీరామరాజ్యం' సినిమాలు ఒక పదిసార్లన్నా చూసాం. ఇంకో కొత్త కథ చెప్పు' అన్నారు పిల్లలు.

సరే, చెబుతా వినండి.

ఒకసారి కత్తికి కలానికి భేదాభిప్రాయాలొచ్చి, నీకంటే నేను గొప్పంటే, కాదు, నేనే గొప్పని రెండూ వాదులాడుకోవడం మొదలుపెట్టాయి.

'ఒక్క పోటు పొడిస్తే నా దెబ్బకి చచ్చూరుకుంటారు ఎవ్వరైనా.' అంది గొప్పగా కలంతో కత్తి.

కలం ఏం మాట్లాడలేదు.

మళ్ళీ కత్తి కవ్వించింది, 'నీకంటే నేను గొప్ప. తెలుసా?' ఈసారి గట్టిగా అరిచింది.

కలం కాగితం మీద కత్తిబొమ్మ గీసి, దానిమీద ఒక్కపోటు పొడిచి, 'కత్తికన్న కలం గొప్ప' అని రాసి చూపించింది.

కత్తికేమీ అర్థంకాలేదు.

మళ్ళీ కలం 'శ్రీరామ' అని రాసి చదవమంది.

కత్తికి చదవడం తెలీలేదు.

అప్పుడు కలం కాగితం మీద తిరిగి 'కత్తీ, నువ్వు నిరక్షరకుక్షివి. చదువురాని నువ్వు ఎందుకూ పనికిరాని వింతపశువ్వి. అడ్డగాడిదవి' అని రాసి చదవమంది.

కత్తి అదీ చదవలేకపోయింది.

అప్పుడు కత్తితో కలం అంది, 'చూసావా కత్తీ! నువ్వు చాలా గొప్పదాన్ననుకుని, కలంపోటు కన్న కత్తిపోటు గొప్పదని గర్వంగా విర్రవీగుతున్నావు. కాని నేను తిడుతూ వ్రాసినదాన్ని, శ్రీరామ అన్న దేవుడి నామాన్ని కూడా నువ్వు చదవలేకపోయావు. ఇప్పుడైనా కలానికి వాడి ఎక్కువ అని తెలుసుకో'

'నీకు చదువు రాదు. మంచిమాటలు చదవలేని నువ్వు మంచి అనే పదానికి అర్థం కూడా తెలుసుకోలేవు. నువ్వు తెలివితక్కువతనంతో, అహంకారం, కక్ష, కార్పణ్యాలతో, కుళ్ళిత కుతంత్రాలతో, అత్యాశతో నన్ను ప్రేమించమంటూ వెంటపడి వేధిస్తూ అమ్మాయిలను బాధపెట్టే కిరాతకులచేతి ఒక్క వేటుతో అమ్మాయిలను ఎంతోమందిని నరికేస్తున్నావే? ఇదేనా నీ కత్తిపోటు గొప్పతనం? ఎందుకొచ్చిన జన్మ! నీలాంటివాళ్ళు దేశానికి చీడపురుగులు.

వాల్మీకి, తులసీదాసు, మొల్ల, వేదవ్యాసుడు, విశ్వనాథ సత్యనారాయణ, నన్నయ, తిక్కన, పోతన-ఇలా ఎంతోమంది కవితాపితామహాత్ములు, రామాయణ, భారత, భాగవతాది మహాగ్రంథాలు కలం ద్వారానే వ్రాసారు. కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, ఆత్రేయ, ఇంకా ఎంతోమంది మహాకవులు కలం ద్వారానే కవిత్వాలు వ్రాసి, మహాకవులయ్యారు.

పూర్వకాలంలో బంధువుల యోగక్షేమాలు, మధురమైన వాక్యాలు కలం ద్వారానే ఉత్తరాల్లో రాస్తే, పోస్టుమేన్ తెచ్చిచ్చే ఆ ఉత్తరాల పలకరింపుల్ని ఎంతో ఆనందంగా చదువుకుని, మళ్ళీ మళ్ళీ తనివిదీరా చదువుకుని, మనసునిండా సంతోషాన్ని నింపుకునే వారు. ఇప్పుడా అందమైన చేతివ్రాతలతో వ్రాసే మధురభావాలను తుడిచివేస్తూ, కలానికి ప్రత్యామ్నాయంగా ఇంటర్నెట్, సెల్‌ఫోన్ల పోటీ ఎక్కువయింది. కత్తి, ఇంటర్నెట్ లేని ఇల్లు ఉండవచ్చు. కాని కలం లేని ఇల్లు వుండరు. ఎక్కడికన్నా వెడితే కలం వెంట తీసికెళ్ళకుండా ఎవరూ వెళ్ళరు. ఒకవేళ మర్చిపోతే పక్కవాళ్ళని, 'మీ కలం ఒకసారి ఇవ్వరా?' అని అడుగుతారు. కాని 'మీ కత్తి ఒకసారి ఇవ్వరా?' అని ఎవరూ అడగరు.

ఇప్పుడు నువ్వు మనుషుల తలలు నరకడం, సినిమాల్లో, టి.వి.సీరియల్స్‌లో కనబడడమే కాకుండా, నిజంగా కూడా దుర్మార్గాలు, దోపిడీలు చేసే వాళ్ళచేతులనలంకరించి మనుషుల ప్రాణాలు తియ్యడం గొప్పదనమనుకుంటున్నావా? ఇదేనా నీ గొప్పతనం? మనం మనుషులకుపయోగపడాలి. ఆ మనిషే మనని తయారుచేసాడు. అలాంటి మనుషుల్నే నరికేస్తావా?

ఎన్నో మంచిమాటలు, నీతికథలు రాసి అందర్నీ మంచిమార్గంలో పెట్టగలిగే శక్తి, విజ్ఞానాన్ని ఇచ్చే శక్తి, అక్షరజ్ఞానం కలిగించే శక్తి ఒక్క నాకే వుంది. అందుకని కత్తిపోటు కన్న కలంపోటే గొప్పది.

తన అపరాధమేమిటో తెలుసుకున్న కత్తికి కనువిప్పు కలిగింది. కత్తి కన్నీటితో, 'ఐతే నా ఉపయోగమేమీ లేదా? నేనెందుకూ పనికిరానా' అంది.

'ఉపయోగం ఎందుకులేదు? నీ ఉపయోగాలు నీకూ ఉన్నాయి. పూర్వం రాజుల కాలంలో నువ్వు రాజుల ఒరలలో దర్జాగా వుండేదానివి. శత్రువుల బారినుంచి తమని తాము రక్షించుకోవడం కోసం, రాజ్యాలని కాపాడడం కోసం నీ అవసరం ఎంతైనా వుండేది. ఇప్పుడు రాజ్యాలు, రాచరికాలు లేవు కాబట్టి, పరాయి దేశాలతో యుద్ధాలు వచ్చినప్పుడు, నీ స్థానాన్ని బాంబులు ఆక్రమించుకున్నాయి.

'అయితే ఇప్పుడు నా అవసరమేమీ లేదా?'

'ఎందుకులేదు? నీ అవసరం చాలా వుంది. కూరగాయలు తరగడానికి నువ్వు లేకపోతే వంట ఎల్లా తయారవుతుంది? నువ్వు కూరగాయలు తరగడానికి ఉపయోగపడు. ఇప్పుడు ఫంక్షన్స్‌లో కూడా కూరగాయలతో ఎన్నోరకాల జంతువుల బొమ్మలు, పూలగుత్తులు నీతో కోసి ఎంతో అందంగా తయారుచేస్తున్నారు. నీకుండే ఉపయోగాలు నీకున్నాయి.'

'అలాగే నేను మంచిమాటలు, విజ్ఞానాన్నందించే విషయాలు వ్రాస్తాను. అందుకనే నీకంటే నేను గొప్ప అని ఎవరికి వారు అనుకుంటూ వాదులాడుకోకుండా, గర్వం చూపించుకోకుండా మనం సమాజానికుపయోగపడే విధంగా మన కర్తవ్యాలని మనం నిర్వర్తిద్దాం. ఎవరికీ ఉపయోగపడని పనులు వృధా.'

'అదర్రా పిల్లలూ కథ. నీకంటే నేనే గొప్ప అని అవతలవాళ్ళ దగ్గర గర్వంతో గొప్పలు చెప్పుకోకూడదు అది అల్పులు చేసే పని. ఎవరి పని వాళ్ళు సక్రమంగా నిర్వర్తించాలి. ఎవరి గొప్పతనం వాళ్ళది. అందరికీ ఉపయోగపడేలా వుండాలి గాని, కత్తిలా అపకారం చెయ్యకూడదు. తెలిసిందా?'

'ఆ... తెలిసిందిగాని ఇంకో కథ చెప్పు నానమ్మా' అంటూ పిల్లలు గోల చేసారు.

'ఇంక నే చెప్పలేను బాబూ. మీకేమో చెప్పిన కథ మళ్ళీ చెప్పకూడదు. అస్తమానూ కొత్త కథ ఎక్కణ్ణించి తేను? ఇక పడుకోండి. రాత్రి పది దాటుతోంది. రేపు పెందరాళే లేవాలి. రేపు అందరం బట్టలషాపుకెడదాం. సరేనా?'

'నానమ్మా! నాకు పట్టులంగా కొను.' రమ్య అడిగింది.

'అమ్మమ్మా! నాక్కూడా పట్టులంగా కొను.' అడిగింది పెద్దకూతురు కూతురు వసంత.

'కొంటాను గాని, చక్కగా పాపిడి తీసి, జడ వేసుకుని, పూలు పెట్టుకుంటే, పట్టులంగా వేసుకున్నా బాగుంటుంది. ఇలా జుట్టు విరబోసుకుంటే బాగుండదు.'

'జడంటే ఏమిటి నానమ్మా? పాపిడంటే నాకు చాలా ఇష్టం. తియ్యగా వుంటుంది. మమ్మీ ఇండియన్ షాపులో కొంటూంటుంది. జడంటే తెలీదు. స్వీటా, హాటా? మమ్మీ ఎప్పుడూ కొనలేదు.' అంది రమ్య.

'నాకు తెలుసు, నాకు తెలుసు. పాపిడి అంటే అప్పడం.' అంది వసంత.

'ఓసి పిచ్చి తల్లులూ! పాపిడి అంటే తినేది కాదే. అది పాప్పిడి. అప్పడమూ కాదే. అది పాపడ్. ఇదుగో, నా తలలో మధ్యలో లైనుగా వుంది చూడు, ఇలా పాపిడి తీసుకుని జడ వేసుకోవాలి. జడంటే, అదుగో శ్రావ్యత్త జుట్టు పొడుగ్గా అల్లుకుందిగా? అదీ, జడంటే. ఏమిటో ఇప్పటి రోజులు! ఈ కాలం తరాలవాళ్ళకి జడంటే తెలీదు, పాపిడంటే తెలీదు. బొట్టంటే తెలీదు. సరే, వాటిగురించి తర్వాత మాట్లాడుకుందాం. ఇంక పడుకోండి, పదయింది.'

'నాకేమో షేర్వాణీ సూటు కావాలి.' అన్నాడు రవి.

'నాకేమో కారు కావాలి.' అన్నాడు కిరణ్.

'సరే అలాగే కొందాం. పడుకోండి.'

'ఐతే ఒక పాట పాడు, పడుకుంటాం.'

'కొండలలో నెలకొన్న.....' అంటూ అన్నమాచార్య కీర్తన పాడింది చంద్రకళ.

ఆవిడ శ్రావ్యమైన గొంతుతో పాడిన పాట వింటూ పిల్లలు నిద్రలోకి జారుకున్నారు.

ఆరాత్రి చాలాసేపు పడుకోకుండా కూతురు, కొడుకుతో కబుర్లు చెప్పి పడుకుంది. మళ్ళీ నాలుగింటికల్లా లేచి పూజ చేసుకుని, పని చేసి, అలసటగా నడుం వాల్చింది. తొమ్మిదిగంటలకి పనమ్మాయి వచ్చి పనిచేసి వెళ్ళింది. పదిగంటలకి మళ్ళీ ఎవరో తలుపు కొడితే శ్రావ్య వెళ్ళి తలుపు తీసింది.

'వంటమనిషి కావాలన్నారు కదమ్మా? నన్ను రఘురామ్ గారు పంపించారు.'

ఆ మాటలు విని రాఘవరావు ఆవిడ్ని లోపలికి రమ్మన్నాడు.

'నేనే నాస్నేహితుడు రఘురామ్‌తో చెప్పానమ్మా. వాళ్ళింట్లో వంటమనిషి వుందికదా? మనకీ అవసరమే కదా అని కాస్త ఎవరినన్నా పంపించే ఏర్పాటు చెయ్యమని. ఆవిడకి వంటగది చూపించి, ఆవిడకి ఏమేం వండాలో చెప్పు శ్రావ్యా!' అన్నాడు రాఘవరావు.

'ఎప్పుడూ తెల్లవారగట్లే లేచే తల్లి ఎందుకో ఇంకా లేవలేదు. రాత్రంతా పనిచేసి అలిసిపోయి పడుకుందేమో.' అనుకుంది శ్రావ్య. తల్లిని లేపడం ఇష్టం లేక తనే వంటగది చూపించి ఏమేం చెయ్యాలో చెప్పింది.

వంటమనిషి కూరలు తీసి తరుగుదామని, గిన్నెల కోసం చూస్తే, గేస్‌స్టౌ పక్కన గిన్నెల మీద మూతలు అమర్చి వున్నాయి. తీసి చూస్తే వండిన వంటంతా సాక్షాత్కరించింది. అన్నం, పప్పు, గుత్తివంకాయకూర, సాంబారు, కొబ్బరి పెరుగుపచ్చడి, ఆలూకూర, బజ్జీలు, పులిహోర, పాయసం, వడియాలు, అప్పడాలు అన్నీ కనిపించేసరికి, 'ఏమ్మా! వంట, టిఫిన్లు అన్నీ వేడివేడిగా చేసిపెట్టే వున్నాయిగా? ఈమాత్రం దానికి నన్నెందుకు పిలిచారమ్మా?' అంటూ రుసరుసలాడుతూ కోపంగా వెళిపోయింది వంటావిడ.

వంట చేయడమేమిటా అని చూస్తే అమ్మ తెల్లారకట్లే లేచి, బ్రెక్‌ఫాస్ట్ పూరీ కూరతో సహా పంచభక్ష్య పరమాన్నాలు చేసిపెట్టింది. దేముని దగ్గర దీపం వెలుగుతోంది.

'అమ్మ తెల్లారకుండానే వంట చేసి, పూజ కూడా చేసి నైవేద్యం పెట్టిందన్న మాట! త్వరగా పన్నెండుగంటలకల్లా భోంచేసి అమెరికా నించి వచ్చిన కూతురు, అల్లుడు, వాళ్ళ అత్తగారింటికి వెడతానంటే అన్నీ సిద్ధం చేసేసిందన్నమాట!' అనుకుంది శ్రావ్య.

అందరూ లేచి తయారయి టిఫిన్ తిన్నారు.

'అమ్మమ్మా లే. ఇవాళ ఇంకో కథ చెబుదూగాని. మమ్మీ, డాడీ, తమ్ముడు వెడతారు. బామ్మ ఇంటికి నేను వెళ్ళను. ఇదుగో చూడు, పాపిడి తీసి, పెద్ద జడ వేసుకుని, జడగంటలు పెట్టుకుని, పూలు పెట్టుకున్నాను. లే అమ్మమ్మా, చూడు, నేనెంత బాగున్నానో!' అంది వసంత.

రాఘవరావు చంద్రకళని లేపుతున్నాడు.

'చంద్రకళా! పదిగంటలయింది, లే. వంటమనిషి వచ్చేసరికి వంటంతా చేసేసి పడుకున్నావా? నువ్వేమో ఎవరూ లేవకుండా వంటంతా చేసేసావు. నీకూ అరవై ఏళ్ళొచ్చాక వంటమనిషిని పెడతానని ఏదో సరదాకంటే, వంటమనిషిని పెట్టననుకున్నావా? నీకన్నీ తొందరే. రేపటినించీ వంట చెయ్యకు. వంటమనిషి వస్తుంది. ఇన్నాళ్ళూ పాపం, చాలా ఇబ్బంది పడుతూ చేసావు. ఇంక హాయిగా విశ్రాంతి తీసుకో.'

అప్పటికే చంద్రకళ దీర్ఘవిశ్రాంతిలోకి వెళిపోయింది.

ఆరోజు చంద్రకళ పుట్టినరోజు. క్రితం రోజు భర్తకొన్న పసుపురంగు బోర్డరున్న ఎరుపురంగు గద్వాలు చీర కట్టుకుని, వంటినిండా నగలతో అప్పుడు కూడా ముస్తాబయి, ఆవిడ చెరగని చిరునవ్వుతో శివసాయుజ్యం చేరుకుంది ఎప్పుడూ కళకళలాడే చంద్రకళ!

నానాటి బ్రతుకు నాటకము
పుట్టుటయు నిజము
పోవుటయు నిజము
నట్టనడిదే జీవితము
కట్టకడపటిది కైవల్యము ||

రాఘవరావుకి చంద్రకళ అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

'చత్వారం వచ్చి కళ్ళకి కళ్లజోడు వచ్చినంత మాత్రాన కన్నీళ్ళు కళ్ళకే వస్తాయి గాని కళ్ళజోడుకి రావు కదా! మంచి చీరలు కట్టుకుని, నగలు ధరించి, కళకళలాడుతూ పైకి నవ్వుతూ తిరిగినంత మాత్రాన శరీరానికి అనారోగ్యం చెయ్యకుండా వుంటుందా?'

ఆవిడ మాటలలోని అంతరార్థం అప్పుడు తెలుసుకోలేక పోయాడు. ఒకరోజు నలిగిన చీరతో ఒంట్లో బాగుండలేదని చెప్పినా తనే ఆవిడ మాటలు వినిపించుకోలేదు.

రాఘవరావుకి చాలా బాధ కలిగింది.

వెంటనే వైద్యం చేయిస్తే ఆవిడ బ్రతికేది. అందుకే ఎప్పుడూ ఒకళ్ళు చెప్పే మాట పూర్తిగా వినిపించుకోవాలి. వాళ్ళు చెప్పేది అర్థం చేసుకోవాలి. ఆవిడని ఎంత ప్రేమగా చూసినా ఆయన సరిదిద్దుకోలేని, క్షమించరాని, చేసిన పెద్ద తప్పు ఇదే. ఎక్కడినించో పాట వినిపిస్తోంది.

'ఏ నిముషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరు?
విధి విధానమును తప్పించుటకై ఎవరు సాహసించెదరు?'

**ఈ కథానిక గతంలో విపుల మాసపత్రిక లో మాతృదినోత్సవ సందర్భంగా ప్రచురించబడింది. ఈ కథకు, శ్రీమతి సన్నపనేని రాజకుమారిగారు సమీక్ష రాసి ప్రశంసలను తెలియచేసారు.**

❖❖❖❖❖

ARA VAULTS

SAFE DEPOSIT BOXES

SECURE YOUR VALUABLES

BULLION JEWELLERY DOCUMENTS DATA CURRENCY

WESTERN SYDNEY'S

# MOST SECURE SAFE DEPOSIT BOXES

## OWNED & OPERATED BY INDUSTRY EXPERTS

Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.



PH: 02 8326 7907

aravaults.com.au

# ఎర్రరంగు పూవులు

శ్రీమతి జయరవిచంద్ర (J.P), సిడ్నీ



ఎర్ర రంగు పూవులో
ఎన్నెన్నీ పూసులు
ప్రకృతియే బూడిదై
పంజరాల గూడులై
ఎర్ర రంగుపూవులో
ఎన్నెన్ని వేదనలో

వన్య మృగాలన్నిటినీ కబళించి వేసెనే
పాడి పశువులను కాస్తా
పొట్టన పెట్టేసెనే

సెగలన్నీ,పొగలాయే
గూళ్ళను కూల్చేసెనే
ఆక్రందన,ఆవేదన
ఎందరికో తెలుసులే

ఎర్రరంగుపూవులో
ప్రజ్వలంచె వేదనలు
ప్రకృతి తల్లి వేదన
ఎందరికీ తెలుసులే

కార్బను కాలుష్యంతో
ఆకాశం నింపితే
చెట్లను ధ్వంసం చేశి
బిల్డింగులు నింపితే

కనిపెంచే ప్రకృతి తల్లి

కడుపే ఘోషించితే

కనివిని ఎరుగని ఈ

మంటల ఆవేదనలు

ఎర్ర రంగు పూవులో

ఎన్నెన్నీ వేదనలు

ఎర్రరంగు మంటలలో

ఆరని ఆవేదనలు..


(ట్యూన్.ముద్దబంతి పూవులో)

❖❖❖❖❖




❖❖❖❖❖


SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
Visit our store for
Weekly specials
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145



# కామేశ్వరి



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra times are finishing and Varjyam times are start to finish - Standard or Daylight Saving Time (AEST/NZDT) as applicable in Australia.

## ఫిబ్రవరి 2020

శ్రీ వికారి మాఘ శు సప్తమి నుండి ఫాల్గుణ శు పంచమి వరకు

శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ; ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిధి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

పంచాంగ కర్తలు: నేతి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) & కర్రా భాస్కర శర్మ (మెల్బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది**<br>రా - 16:30 to 18:30 | **Sydney**<br>Sun Rise Set<br>1 6:16 19:59<br>8 6:23 19:54<br>15 6:30 19:47<br>22 6:37 19:39<br>28 6:43 19:31 | **2**<br>శు అష్టమి పూర్తి<br>అశ్విని 2:24<br>వ 12:55 - 14:40 | **9●**<br>శు పూర్ణిమ 18:30<br>పుష్యమి 3:32<br>వ 15:7 - 16:33 | **16**<br>బ అష్టమి 20:35<br>విశాఖ 10:38<br>వ 14:35 - 16:10 | **23●**<br>బ చతుర్దశి 0:31<br>ధనిష్ఠ 19:13<br>వర్జ్యం లేదు |
| **సోమ**<br>రా - 7:30 to 9:30 | **Melbourne**<br>Sun Rise Set<br>1 6:33 20:34<br>8 6:41 20:28<br>15 6:49 20:20<br>22 6:56 20:11<br>28 7:04 20:02 | **3**<br>శు అష్టమి 1:29<br>భరణి 4:40<br>వ 17:33 - 19:16 | **10**<br>బ పాడ్యమి 15:11<br>ఆశ్లేష 1:15<br>మఖ 22:36<br>వ 11:55 - 13:21 | **17**<br>బ నవమి 19:58<br>అనురాధ 10:21<br>వ 16:3 - 17:40 | **24**<br>బ అమావాస్య 2:26<br>శతభిషం21:55<br>వ 3:13 - 5:0 |
| **మంగళ**<br>రా - 15:00 to 16:30 | **Festivals & Holidays**<br>01 – Ratha సప్తమి<br>06 - Waitangi Day<br>21 – Maha Shiva Ratri<br>29 – Skanda Sashti | **4**<br>శు నవమి 2:45<br>కృత్తిక 6:26<br>వ 23:3 - 0:43 | **11**<br>బ విదియ 11:46<br>పుబ్బ 19:52<br>వ 5:42 - 7:7 | **18**<br>బ దశమి 19:56<br>జ్యేష్ఠ 10:46<br>వర్జ్యం లేదు | **25** ఫాల్గుణ<br>శు పాడ్యమి 4:41<br>పూర్వాభాద్ర పూర్తి<br>వ 5: 4 - 6:51 |
| **బుధ**<br>రా - 12:00 to 13:30 | | **5**<br>శు దశమి 3:19<br>రోహిణి 7:21<br>వ 12:59 - 14:35 | **12**<br>బ తదియ 8:18<br>ఉత్తర 17:20<br>వ 2:19 - 3:44 | **19**<br>బ ఏకాదశి 20:30<br>మూల 11:38<br>వ 9:58 - 11:38<br>వ 21:46 - 23:27 | **26**<br>శు విదియ 7: 8<br>పూర్వాభాద్ర 0:42<br>వ 11:28 - 13:15 |
| **లక్ష్మి**<br>రా - 13:30 to 15:00 | | **6**<br>శు ఏకాదశి 3: 0<br>మృగశిర 7:28<br>వ 15:40 - 17:13 | **13**<br>బ చవితి 5:4<br>హస్త 14:56<br>వ 0:54 - 2:20<br>వ 22:17 - 23:45 | **20**<br>బ ద్వాదశి 21:30<br>పూర్వాషాఢ 12:58<br>వ 21:35 - 23:18 | **27**<br>శు తదియ 9:33<br>ఉత్తరాభాద్ర 3:37<br>వ 17:9 - 18:57 |
| **శుక్ర**<br>రా - 10:30 to 12:00 | | **7**<br>శు ద్వాదశి 1:49<br>శు త్రయోదశి 23:56<br>ఆరుద్ర 6:54<br>వ 18:12 - 19:42 | **14**<br>బ పంచమి 2:15<br>బ షష్ఠి 23:45<br>చిత్ర 12:56<br>వ 18:13 - 19:43 | **21**<br>బ త్రయోదశి 22:51<br>ఉత్తరాషాఢ 14:48<br>వ 19: 9 - 20:53 | **28**<br>శు చవితి 12:7<br>రేవతి 6:41<br>వర్జ్యం లేదు |
| **శని**<br>రా - 09:00 to 10:30 | **1** మాఘ<br>శు సప్తమి 23:32<br>అశ్విని 2:24<br>వ 1:57 - 2:8<br>వ 22:24 - 0:0<br>శిశిర ఋతువు | **8**<br>శు చతుర్దశి 21:23<br>పునర్వసు 5:30<br>వ 12:51 - 14:19 | **15**<br>బ సప్తమి 21:53<br>స్వాతి 11:33<br>వ 16:56 - 18:29 | **22**<br>బ చతుర్దశి పూర్తి<br>శ్రవణం 16:52<br>వ 21:16 - 23:1 | **29** ఫాల్గుణ<br>శు పంచమి 14:35<br>అశ్విని 9:33<br>వ 5:4 - 6:52<br>వ 20:12 - 21:59 |

japa kusuma samkasam kasyapeyam maha dyuthim |
thamorim sarva papaghnam pranathosmi divakaram ||

# శ్రద్ధాంజలి



గండికోట వంశాన వరపుత్రుడై

కాశీ  విశ్వనాధుని  దీవెన తో నామము ధరించి

అభిలాషతో స్వయంకృషితో ప్రతీ విషయం

కూలంకషముగా నేర్చుకుంటూ

న్యాయ శాస్త్ర పట్టభద్రు లై

సెంట్రల్ ఎక్సైజ్ విభాగంలో సూపరింటెండెంట్ గా

ప్రసిడెంట్ అవార్డ్ గ్రహీతగా

పేరొందిన  శ్రీ గండికోట విశ్వనాధం గారు

ప్రేమ,ఆప్యాయతలు  పంచిపెట్టి

మంచి చెడులు వివరించి

అవకాశాలు అందించి,జీవన విలువలు బోధించి

బలహీనతలను భరించి,బాధ్యతల వరించి

మంచి తోడు వెదికిచ్చి అడుగడుగునా

సహకారం అందించిన మా నాన్నగారు.

పదవీ విరమణ అనంతరం

సాహిత్యాభిమానం, సజ్జన సాంగత్యం

జ్యోతిష  శాస్త్ర విజ్ఞానం ,ఆధునిక సాంకేతిక  జ్ఞానం,

సాధించేరు - పద్యాల తోరణ పోటీల బహుమతులు.

సాగించేరు - కవి సమ్మేళనాలు ,సిలికానాంధ్ర వుగాదులందు

గుడులలో, బడులలో సాహితీ ప్రవచనాలు

పండుగల పర్వాల  జ్యోతిష  శాస్త్ర చర్చలు

బంధువుల,స్నేహితుల యిష్టాగోష్ఠుల

అత్మ బంధువు,ఆపద్బాంధవుడు

అమెరికా సభలలో,  సిడ్నీ రేడియోలలో

సాహితీ ప్రసంగాలు,టీ దండకము

పద్యాల అంత్యాక్షరి,ధారణా ప్రసంగాలు

భద్రాద్రి సీతాపతి,మారుతి శతకముల రచించి

అనేక కవితల, సమస్యా పూరణాల

పూరించి,ఎందరికో స్ఫూర్తి నందించి

ముఖ్యముగా నాకు,మావారికి

పద్య రచనలో ఆసక్తిని పెంచి

అడుగడుగునా ప్రోత్సహించి

ఇటీవలే  స్వర్గస్తులైన మా నాన్నగారికి

అంజలి ఘటిస్తూ

ఆశీస్సుల నాశిస్తూ

నివాళి!

చావలి విజయ

❖❖❖❖❖



# BRAND NEW MELBOURNE CBD & SOUTHBANK APARTMENTS

**1, 2 & 3 beds from $489,000* (Off-the-plan)**




Walk to Melbourne city centre, Arts Precinct, shopping, cafes, restaurants, parks, transport & more.

Easy Access to RMIT & Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, terrace courtyard, BBQ, concierge & more.

✔ **Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**INSPECT IN SYDNEY OFFICE BY APPOINTMENT:**

**299 Elizabeth Street, Sydney**

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

**centralequity.com.au**

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

*Price as at 28/6/2018 until sold.

# మూడు తరాల తోట

శ్రీ మల్లికేశ్వర రావు కొంచాడ, మెల్బోర్న్



నిఖిల్ ముభావంగా, మౌనంగా ఉన్నాడు.

'ఏం నాన్నా అలా ఉన్నావు?' తాతయ్య అడిగాడు.

'ఏం లేదు తాతయ్య. బాగానే ఉన్నాను' అబద్ధమాడాడు. అబద్ధామాడినట్లు ఇద్దరికీ తెలుసు.

నిశ్శబ్దంలో నిగ్గు తేల్చగల సత్తా తాతగారిది. పెద్ద చదువు చదవకపోయినా మనసులు చదవగల 70 ఏళ్ల జీవితానుభవం. అక్షర జ్ఞానం పెద్దగా లేకపోయినా లోకజ్ఞానం ఉన్న మనిషి. ఊళ్ళో ఉన్న ప్రాధమిక పాఠశాలలో ఐదో తరగతి చదివినా తీరిక సమయంలో భగవద్గీత, పురాణాలు, కావ్యాలు ఎన్నో చదివాడు. చదువు అబ్బలేదు గానీ సంస్కారవంతుడయ్యాడు. నలుగురు సంతానం. ఊళ్ళో సుమారు మూడు తరాల మనుషల మనస్తత్వాలను మదించి మమతల పల్లకి పట్టిన బోయీ. అడిగినవారికి లేదనకుండా ఊరు క్షేమమే ధ్యేయంగా అందరినీ కలుపుకొని పోయే స్వభావం. తన 70 ఏళ్ల జీవితంలో ఊరే స్వర్గం అని ఆక్కడే జీవించాడు. ఊరి కోసం జీవితాన్ని అర్పించాడు.

పేరు పురుషోత్తం నాయుడు. ఊళ్ళో అందరూ నాయుడు గారు అని గౌరవంగా పిలుస్తారు. పదేళ్ళ వయసువారి నుండి సమకాలీకులవరకూ అందరికీ ఆదర్శ పురుషుడు.

నిఖిల్ రెండో అబ్బాయి ఏకైక పుత్రుడు. హైదరాబాదులో చదువుకుంటూ ఉంటాడు. వయసు 12 సంవత్సరాలు. వేసవి సెలవులకని తాతయ్య, నానమ్మలను చూడాలని వచ్చాడు. వచ్చి మూడు రోజులైనా ఎందుకో ముభావంగా ఉంటున్నాడు. కొడుకు కోడలు వచ్చారు కానీ నిఖిల్ విషయమేమీ పట్టించుకోవడం లేదు.

'ఎందుకో నిఖిల్ లో ఆ సంతోషంగానీ, కళ్ళల్లో మెరుపు గానీ కనిపించడం లేదు. ఎప్పుడూ సెల్ ఫోను పట్టుకునో, లాప్ టాప్ పట్టుకునో గదిలోకి వెళ్లి ఆడుకుంటూ ఉంటాడు. 'ఆడుకుంటూ ఉంటాడు' అనేకంటే మదనపడుతూ ఉంటాడు. భోజనం సమయానికి పిలిస్తే బయటికి వచ్చి గబగబా అన్నం తిని వెళ్ళిపోతాడు. గత సంవత్సరం వచ్చినపుడు ఇటువంటి ప్రవర్తన

నిఖిల్ లో లేదు. సరదాగా నవ్వుతూ ఊళ్ళో పిల్లలతో ఆడుకునేవాడు. ఒక్క సంవత్సరంలో ఇంత మార్పు రావడానికి కారణం ఏమయ్యుంటుంది? వాడి అమ్మా, నాన్న కూడా ఏమీ జరగనట్లే ప్రవర్తిస్తున్నారు. అంతా ఆశ్చర్యంగా ఉంది.' పురుషోత్తమ నాయుడుగారికే అన్నీ సందేహాలు, సంశయాలు! కానీ నిఖిల్ సమస్య ఏమిటో ముందు తెలుసుకోవాలన్న తపన పెరిగింది.

*****

తెల్లవారగానే కాలకృత్యాలు తీర్చుకొని కాస్త టీ త్రాగి నాయుడు గారికి పొలం వైపు వెళ్లి రావడం అలవాటు.
ఆ రోజు నిఖిల్ ని తీసుకొని వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు. 'పొలం చూపించినట్లూ ఉంటుంది, వాడి సమస్యేమిటో తేల్చినట్లూ ఉంటుంది' అనుకున్నాడు.
నిఖిల్ ఇంకా లేవలేదు. ఇంకా కొంచెం సేపు ఆగి నిద్ర లేపితే బావుంటుందని గడపలో పచార్లు చేస్తున్నాడు. భార్య గౌరమ్మ 'ఈ రోజు ఇంకా పొలం వెళ్లలేదా' అని అడిగింది.
'నిఖిల్ కూడా నాతో పొలంకి వస్తానన్నాడు. ఇంకా లేవలేదు గదా అని ఎదురుచూస్తున్నాను' అబద్ధం చెప్పాడు నాయుడు గారు.
గౌరమ్మ ఎంతో మురిసిపోయింది. పట్నంలో పిల్లలు పొలం చూసే అవకాశం ఎప్పుడు దొరుకుతుంది? మనవడే తాతతో పొలం వెళ్తానన్నాడంటే 'ఏం అదృష్టం చేసుకున్నానో నేను!' అనుకుంది.
గౌరమ్మ మనవడ్ని లేపి ఎక్కడ అడుగుతుందోనని నాయుడుగారికి గుబులు పెరిగింది.
'వాడిని అప్పుడే లేపొద్దు. లేచింతర్వాతే మేమిద్దరం వెళ్తాము' అని మెల్లగా చెప్పినా కరువుగా అన్నాడు.
అరగంట తరువాత నిఖిల్ నిద్ర లేచాడు. నాయుడు గారు ఎప్పుడు లేస్తాడా అని కాచుక్కూచున్నాడు కాబట్టి ఎవరూ చూడకుండా గబగబా నిఖిల్ దగ్గరకు వెళ్లి 'ఏం తాతా నిద్ర లేచావా? పద ఈరోజు మనం పొలంకి వెళ్దాం' అన్నాడు.
ఈసారి ఆశ్చర్యపోవడం నిఖిల్ వంతైంది. నాయుడు గారు మెల్లగా బ్రతిమాలి 'నువ్వు బ్రష్ చేసుకొని కాసిన్ని పాలు తాగితే, మనం వెళ్దాం' అన్నాడు.
తాత మాట కాదనలేక అయిష్టంగానే పక్కపై నుండి లేచి పళ్ళు దోముకున్నాడు. కాసిన్ని పాలు త్రాగి బూట్లు వేసుకోబోయాడు.
నాయుడు గారు చూసి చిన్నగా నవ్వి 'చెప్పులుంటే వేసుకో నాన్నా, పొలం గట్ల మీద బూట్లు పాడైపోతాయి' అన్నాడు. బుంగమూతి పెట్టి చెప్పులేసుకున్నాడు.
ఎలాగైతేనేం ఒక అబద్ధమాడి ప్రయాణానికి సన్నద్ధం అయ్యారు. నిఖిల్ మాత్రం 'తాతయ్య ఎప్పుడూ పొలం చూడడానికి రమ్మనలేదు. ఈ రోజు ఎందుకు పనిగట్టుకొని మరీ తీసుకెళ్తున్నాడు?' ఆశ్చర్యంగా ఉన్నా అనుమానంగా కూడా ఉంది.
వీధిలోనుండి ఇద్దరూ నడుచుకుంటూ వెళ్తుంటే ఎదురుపడ్డ వాళ్ళంతా 'పెదనాన్నని, బాబాయి అని, కొందరు అన్నని, మామని' సంబోదిస్తూ 'మనవడిని పొలంకి తీసుకెళ్తున్నావా?' అని అడుగుతూ ఉన్నారు.
నిఖిల్ కి ఆశ్చర్యంగా ఉంది. ఇంతమంది చుట్టాలు ఉన్నారా! అని.
ఊరు దాటి పొలాల్లోకి వెళ్ళగానే అదే ప్రశ్న వేసాడు. 'తాతయ్యా, మనకి ఇంతమంది చుట్టాలున్నారా? అందరూ నిన్ను వరస కట్టి మరీ పలకరిస్తున్నారు' ప్రశ్న ఆశ్చర్యకరమైనా తాతయ్యకు మంచి సమాధానం చెప్పే అవకాశం దొరికింది.
'మీ పట్నంలో అందరినీ ఆంటీ, అంకుల్ అని పిలుస్తారు కదూ! ఆ పిలుపులో బలమేముంటుంది చెప్పు. ఇక్కడ చుట్టాలు కాకపోయినా మనుషుల్లో మమతలు నిండి ఉంటాయి. వరుస కట్టిన పిలుపులో ఒక బలమైన బంధం ఉంటుంది. డబ్బు,

ధనమూ లేకపోయినా అనుబంధాలు పంచుకొని బ్రతుకుతారు. అవెప్పుడూ శాశ్వతము కాదు నాన్నా. బంధాలు, అనుబంధాలే చివరకు మిగిలేవి.' అన్నాడు తాతయ్య.

నిఖిల్ కి పూర్తిగా అర్థం కాలేదు. కానీ డబ్బుకి, బంధాలకి తేడా ఉందని తెలిసింది.

*****

పొలాల్లో నడుస్తున్నారు. నిఖిల్ కి వింతగా లేకపోయినా క్రొత్తగా ఉంది.

'నన్ను పిలిచాడు కానీ, తాతయ్య నాన్ననెందుకు పిలవలేదు? నేనేం సలహాలివ్వగలను?' తనను ఏదో సలహాలడగడానికి పిలిచాడని ఒకింత గర్వం.

కొంత దూరం వెళ్ళిన తరువాత నాయుడు గారు చుట్టూ $360^0$ ఒకమారు చూసాడు. వారికి దగ్గరలో ఎవరూ లేరని నిర్ధారించుకొని మెల్లగా నిఖిల్ తో మాటలు కలిపాడు.

'నాన్నా నిఖిల్' మెల్లగా పిలిచాడు.

'ఏంటి తాతయ్యా?'

'బాగా చదువుకుంటున్నావా?'

'ఊ, బాగానే చదువుకుంటున్నాను. 7వ తరగతి నుండి 8వ తరగతికి వచ్చాను గదా తాతయ్యా!' అన్నాడు.

'మీ బడిలో నీకు మంచి స్నేహితులున్నారా?' తాతయ్య మళ్ళీ ప్రశ్న.

'అందరూ మంచి వాళ్ళు కాదు గానీ, కొందరు మంచి వాళ్ళే తాతయ్య' నిఖిల్ నిక్కచ్చిగా చెప్పాడు.

'మంచి వాళ్ళు కాదంటే?' కుతూహలంగా అడిగాడు తాతయ్య.

'అంటే వాళ్ళు సెల్ ఫోన్ లో ఏవేవో చూస్తుంటారు, ఏదేదో మాట్లాడుతారు' సగం అర్థమయి, సగం అర్థం కాకుండా చెప్పాడు నిఖిల్.

'అంటే సినిమాలా?'

'కాదు, తెలుగులో ఎలా చెప్పాలో నాకు తెలియదు' కొంచెం విసుక్కున్నాడు నిఖిల్.

'మరి వాళ్ళ అమ్మా, నాన్న ఏమీ అనరా?' అమాయకంగా అడిగాడు తాతయ్య.

'మొన్నీ మధ్య వాళ్ళ అమ్మ సెల్ ఫోన్ వాడొద్దని కోప్పడితే మాపై అంతస్తులోని నా ఫ్రెండ్ కిందకి దూకి చచ్చిపోయాడు తాతయ్యా? వాళ్ళింట్లో పాపం ముగ్గురే ఉంటారు. మా ఫ్రెండ్, వాడి అమ్మ, నాన్న' చెప్పాడు నిఖిల్.

'అయ్యో! అందుకనా నీవు కొంచెం దిగులుగా ఉన్నావు?' మెల్లగా అడిగాడు.

'అందుకు కాదు తాతయ్యా, నేను బాగానే ఉన్నాను. ఇంతకీ మనం ఏ పొలం చూడడానికి వెళ్తున్నాం?' మాట మార్చే ప్రయత్నం చేసాడు నిఖిల్.

'అబ్బో! ఏమో అనుకున్నాను కానీ గడుగ్గాయే' అనుకున్నాడు నాయుడు గారు. ఇంకా కొంత సమయం తరువాత అడిగితే మంచిదనుకొని ముందుకు నడుస్తూ 'చిన్నప్పుడు మీ నాన్న, పెద నాన్న, మీ మేనత్తలు ఆడుకునే ఒక తోట ఉంది. అది చూపిద్దామని నిన్ను తీసుకొచ్చాను. కొంచెం దూరం అయినా నీకు బాగా నచ్చుతుందని...' నాయుడు గారు ఒక అబద్ధానికి మరో అబద్ధం జోడించారు.

*****

కొంత దూరం నిశ్శబ్దంగా నడిచారు.

నిఖిల్ చేత ఎలా నిజం చెప్పించాలా అన్నది నాయుడుగారి ఆలోచన. వాడికి ఏదో ఒక సంఘటన చెప్పి ముగ్గులో దింపితే మంచిదన్న ఆలోచన వచ్చింది. అంతలో తోట రానే వచ్చింది.

తోటలో మామిడి, జామ, దానిమ్మ, రేగు, నేరేడు, తాటి, అన్ని రకాల పండ్ల చెట్లు, చుట్టూ టేకు చెట్లున్నాయి.
'ఇదేంటి తాతయ్య, ఇంత పెద్ద తోట మనకుందని నాకు తెలియనే లేదు. ఎవరూ చెప్పలేదు!' అన్నాడు ఆశ్చర్యంగా. తోట చుట్టూ కలయజూశాడు. అబ్బ! ప్రకృతి అంతా ఈ తోటలోనే ఉందని ఇంత పచ్చదనం ఎప్పుడూ చూసే అవకాశం రాలేదని అనుకున్నాడు. తనలో తానే ఏదో తన్మయత్వంలో మునిగిపోతున్నాడు.
ఎండాకాలం కాసే పండ్లు ఎంత అందంగా ఉన్నాయి. కొన్ని పళ్ళు తానెప్పుడూ చూడనేలేదు. కొన్ని పళ్ళు నేల మీద పరుపు పరిచినట్లు పడి ఉంటే మొబైల్ ఫోన్ తో ఫోటోలు తీసాడు. ఒక్కొక్క ఫోటో మళ్ళీ మళ్ళీ చూసుకున్నాడు.
మామిడి చెట్ల దగ్గరకు వెళ్లి ఎగిరెగిరి కాయలు తెంపుతున్నాడు. నేరేడు పళ్ళు వింతగా ఉండటంతో తలపైకెత్తి చూస్తున్నాడు. నీడిచ్చని తాటిచెట్టు పండు కోస్తే ఎలా ఉంటుందోనని ఊహించుకుంటున్నాడు. కొన్ని పూల చెట్ల దగ్గరకు వెళ్లి పూలను తాకీతాకనట్లు చేయిని కదుపుతున్నాడు. పూల మొక్కలు తనతో దోబూచులాడుతూ ఉంటే తాను కూడా చిలిపిగా మాట్లాడుతున్నాడు. సీతాకోక చిలుకలు పూలపై వాలుతుంటే పట్టుకోవడానికి పరిగెడుతున్నాడు.
ఉడుతలు వింతగా అటూ, ఇటూ పరిగెడుతున్నాయి. పంచరంగుల రామచిలుకలు చెట్లపైన ఎగురుతున్నాయి.
దూరంగా కొండ శిఖరాల్లా అక్కడక్కడా పుట్టలున్నాయి. నిఖిల్ తోటలో అటూ, ఇటూ పరిగెత్తుకుంటూ తిరుగుతున్నాడు.
ఇదొక వింత ప్రపంచంలా ఉంది నిఖిల్ కి. తాతయ్య ప్రక్కనే ఉన్నట్లు కూడా గమనించట్లేదు.
నాయుడు గారు నిఖిల్ ని గమనిస్తూ ఉన్నాడు. వాడి కళ్ళల్లో మళ్ళీ మెరుపు కనబడుతోంది. సంతోషం తొణికిసలాడుతోంది.
నాయుడు గారు నిఖిల్ దగ్గరికొచ్చి 'అందుకే మరి, ఈ రోజు నిన్నింత దూరం తీసుకొచ్చాను. మనకి పొలాలే కాదు తోటలు కూడా ఉన్నాయని నీకు తెలియాలి కదా! నీకు బాగా నచ్చినట్లుంది, అవునా!' అన్నాడు.
'ఈ తోట నా బాల్యం నుండి నీ బాల్యం వరకూ – అంటే మూడు తరాలకి వారధన్న మాట.' నిట్టూర్చాడు నాయుడు గారు.
తాతయ్య చెబుతుంటే ఎంతో కుతూహలంగా వింటున్నాడు నిఖిల్. 'తాతయ్య ఎక్కువ చదువుకోలేదు కానీ అమ్మ, నాన్న ఎప్పుడూ వాడని తెలుగు పదాలు వింటున్నాను. వినడానికి ఎంతో ముచ్చటగా ఉన్నాయి' అనుకుని 'ఇక్కడ ఎంత కథుందో? ఏం నేర్పుతుందోనని!!' తాతయ్య చెప్పే కథలు వినడానికి సిద్ధం అవుతున్నాడు.
'నా చిన్నప్పుడు వేసవి సెలవులకి మా జట్టుగాళ్ళందరమూ మనిషొక వస్తువు తెచ్చి అంటే ఉప్పు, కారం, దినుసులు, అగ్గి పెట్టె, వండటానికి గిన్నె - ఇక్కడ పచ్చి మామిడికాయల సరిసేవ పులుసు చేసుకొని తినేవాళ్ళం. అదుగో ఆ పక్కన బావుంది చూడు, అందులో నీళ్ళు త్రాగి సాయంత్రం ఇంటికి వెళ్ళేవాళ్ళం. ఇక్కడే కోతి కొమ్మచ్చి ఆటలు ఆడి చక్కగా వేసవి సెలవులు గడిపేవాళ్ళం' నాయుడుగారు మళ్ళీ ఒకమారు బాల్యానికి వెళ్లి వచ్చినంత పొంగిపోయారు.
'ప్చ... పట్నంలో మాకెప్పుడూ తోట చూసే అవకాశమే లేదు తాతయ్య. ఎప్పుడో పైఅంతస్థు నుండి కిందకి దిగి ఎవరో కనపడితే ఒక నవ్వు నవ్వడం తప్ప ఫ్రెండ్స్ తో మాట్లాడే అవకాశం కూడా ఉండదు.' దిగాలుగా అన్నాడు నిఖిల్.
మనవడు దారిలో పడుతున్నాడన్న విషయం నాయుడు గారు గ్రహించాడు. అసలు విషయం ఇప్పుడే కాకుండా ఇంకా కొంచెంసేపు అయిన తరువాత అడిగితే బాగుంటుందని అనుకున్నాడు.
'ఇంకా మీ జనరేషన్ అంటే 'తరం' అన్నారు కదా ఇందాక, వేరే ఇన్సిడెంట్స్ ఉంటే చెప్పండి తాతయ్య' నిఖిలే మళ్ళీ అడిగాడు.
'ఇన్సిడెంట్స్ అంటే... సంఘటనలా?' తాతయ్య ప్రశ్న.
'ఔను తాతయ్యా' నిఖిల్ ఆంగ్ల పదాలు వాడుతున్నందుకు కొంచెం చిన్నబుచ్చుకున్నాడు.
'మా తరం కంటే మీ నాన్న తరంలో మంచి ఆసక్తికరమైన విషయం చెబుతాను' అన్నాడు నాయుడు గారు. 'మరి నీవు నవ్వుకుంటావో, తిట్టుకుంటావో నీ ఇష్టం.'

నిఖిల్ చెవులు రిక్కించి వింటున్నాడు.  నాన్నకి సంబంధించింది గదా!  లోలోన నాన్నని ఎప్పుడైనా కవ్వించే అవకాశం రావచ్చు అనుకున్నాడు.
'చెప్పండి తాతయ్య' అన్నాడు నిఖిల్.
నిఖిల్ కుతూహలం చూసి ఆనందమేసింది నాయుడు గారికి.  అంతే ఉత్సాహంతో తరువాత కథ మొదలుపెట్టాడు.
'ఒకసారి వేసవి సెలవుల్లో మీ నాన్న వాడి స్నేహితులతో వీధి అరుగు మీద బొమ్మ, బొరుసు ఆడుతుంటే వాడిని పిలిచి గట్టిగా రెండు అంటించాను.  అంతే, వాడు కోపం పట్టలేక ఇంట్లోకి గబగబా వెళ్లి వాడి డబ్బులు దాచుకున్న  సీలుకాయ (మట్టితో తయారుచేసిన కిడ్డీ బ్యాంకు) బద్దలుకొట్టి ఒక తువ్వాలులో చిల్లర మూటకట్టి ఇంట్లోనుంచి పారిపోయి ఈ తోటకే వచ్చాడు. ఇక్కడ చిల్లర లెక్కబెట్టుకుంటూ ఉంటే మీ చిన తాతయ్య చూసి ఇంటికి తీసుకొచ్చాడు.
'ఇంతకీ మీ నాన్న ఆ డబ్బు తీసుకొని ఎక్కడికి వెళదామనుకున్నావు? అని అడిగితే కలకత్తా' అని సమాధానం ఇచ్చాడు. అప్పుడే కలకత్తా వెళ్లుంటే ఇప్పుడెక్కడుండే వాడో? ఎలా ఉండేవాడో!'  తాతయ్య గొంతులో స్వరం మారడం, కళ్ళు చెమర్చడం నిఖిల్ గమనించాడు.  తలపాగా తీసి తువ్వాలుతో కంటి తడి కనురెప్ప దాటకుండా తుడుచుకోవడం ఆ మనసులో బాధ కంటే రెండు మనసులు పెనవేసుకున్న అనుబంధానికి ఒక సుగంధంలా అనిపించింది.
'పైకి ఎంతో గంభీరంగా కనిపించినా తాతయ్య మనస్సు మాత్రం వెన్నపూస' అనుకున్నాడు నిఖిల్.  తాను మాత్రం ఏమీ గమనించనట్లు మరోవైపు చూస్తున్నాడు.
మెల్లగా తేరుకొని నాయుడు గారు తన లక్ష్యాన్ని గుర్తు చేసుకున్నాడు.
'చూసావా! ఈ తోట వెనుక ఎంత కథ ఉందో!  ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి.  చెప్పాలంటే నీ సెలవులు సరిపోవు మరి!!' అన్నాడు నాయుడు గారు.  కాలచక్రంలో 60 ఏళ్ళు వెనక్కి వెళ్లి వచ్చినంత సంతోషం.
'భలే బాగున్నాయి తాతయ్యా.  ఇంకా అత్తలు, పెదనాన్న కథలుంటే చెప్పు.  ఇవి నిజంగా జరిగిన కథలు కదా!  మా స్నేహితులకి చెబితే ఎంతో సంతోషిస్తారు.  లంచ్ టైం లో నేను అందరికీ ఈ కథలు చెప్తాను'  అని ఎంతో ఉత్సాహం చూపించాడు.
'తప్పకుండా నిఖిల్.  నీవు వినాలే గానీ మీ నానమ్మ కూడా బోలెడన్ని కథలు చెబుతుంది.'  అని కథల ప్రహసనం అక్కడితో ముగించాడు నాయుడు.
ఏమైతేనేం మనవడ్ని మళ్ళీ ఉల్లాసంగా చూడగలిగాడు.  ముఖంలో పూర్వపు కళ, మెరుపు చూసి ఎంతో ఆనందపడిపోయాడు. తనకి తానే ఒకసారి భుజం తట్టి 'శభాష్' అనుకొని లోలోన మురిసిపోయాడు.

*****

హైదరాబాదులో క్రిక్కిరిసిన బస్సులు, బస్తాలు మోసినట్లు పుస్తకాలు, తినడానికి అనారోగ్యకరమైన పిజ్జాలు, బర్గర్లు – చూడడానికి కోట్లకొలది మనుషులు కానీ మనసు విప్పి మాట్లాడుదామంటే ఒక్కడూ కనబడడు.  ఒకడిని వెనక్కి నెట్టి ముందుకెళ్లాలని అనుకునే వారే కానీ, తాను ముందు కెళ్తూ ఇతరుల్ని కూడా తీసుకెళ్లాలన్న   ఆలోచనే ఉండదు.  ఎక్కడ చూసినా ఉరుకులు, పరుగులు.
ఇక్కడ మనసులతో అనుబంధాలు పెనవేసుకొని ఆప్యాయంగా, అమాయకంగా మాట్లాడేవారే అందరూ!  ఎదుటి మనిషిని గౌరవించడం, సంఘీభావంగా ఒకరికొకరు సహాయం చేసుకోవడం.  సహజమైన వాతావరణం.
ఎంత వ్యత్యాసం!  నిఖిల్ కి కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి.  కానీ తాతయ్యతో తన మనసులోని మాట చెప్పదలచుకోలేదు.

'ఈ తోటలో ఉంటే ఎందుకో నిరాశ, నిస్పృహ అనిపించడం లేదు. ఈ తోటతో తనకి కూడా కొంత అనుబంధం ఉందనిపిస్తోంది' అనుకున్నాడు నిఖిల్. ఈ తోటలోని చెట్లు గురించి మరికొన్ని విశేషాలు తెలుసుకుంటే బాగుంటుందని మనసులో ఒక చిన్న ఆశ పుట్టింది.

'తాతయ్యా ఈ తోటలో ఇంత మంచి చెట్లు వేసారు కదా! ఇవి నాటినపుడు ఏ ఉదేశ్యంతో నాటారు?' కుతూహలంతో అడిగాడు నిఖిల్.

తాతయ్య నవ్వుతూ 'చాలా మంచి ప్రశ్న వేసావు నాయనా! నీకు అర్ధం అయ్యేటట్లు చెప్పడానికి ప్రయత్నిస్తాను. ప్రపంచంలో ఉన్న జీవరాసులన్నీ ఏదో ఒక రూపంలో ప్రకృతికి సహాయ పడుతూ ఉంటాయి. అయితే మానవులకే ఇవ్వాలా, తీసుకోవలానన్న విచక్షణా జ్ఞానం ఉంటుంది. ఎక్కువ శాతం తీసుకోవడానికే ఇష్టపడతారు. అందుకే ఈ చెట్లు నాటినపుడు తమ నిస్వార్ధమైన నీడతో పండ్లు కూడా ఇస్తాయని అనుకున్నాను. కొన్ని వందల పక్షులకి గూడునిస్తాయని ఆశించాను.' అన్నాడు.

'మరి ఇంత పెద్దగా ఎదిగి మంచి పండ్లు ఇస్తున్నాయంటే అప్పుడు నీవెంతో కష్టపడి ఉండాలి గదా తాతయ్యా!' కుతూహలంగా అడిగాడు నిఖిల్.

'అవును నిఖిల్. నేను చిన్నప్పుడు ప్రతీ రోజు ఈ తోటకి వచ్చి ప్రతీ మొక్కను జాగ్రత్తగా గమనించేవాడిని. ఏదైనా పురుగు పట్టి మొక్కల పెరుగుదల ఆగిపోతే మందులు వేయడం, ప్రతీరోజు నీళ్ళు పెట్టడం అన్నీ జాగ్రత్తగా చూసేవాడిని. చిన్నపుడు పిల్లల్లో ఆత్మస్థైర్యం ఎలా పెంచ గలుగుతామో మొక్క చిన్నదిగా ఉన్నపుడు వాటికి స్తిరత్వం కూడా అలాగే కలిగించాలి.'

'ఆత్మస్థైర్యం అంటే ఏంటి తాతయ్యా?' నిఖిల్ అడిగాడు.

'తనకు తానుగా నిలబడగలిగి తన మీద తాను నమ్మకం పెంచుకోవడం' తనకి తెలిసినంతలో చెప్పాడు నాయుడు గారు. ఈ తోటతో గత రెండు తరాలు పెనవేసుకున్న బంధం మూడో తరానికి చెందిన నాతో మరింత బలోపేతం అవుతుందని పొంగిపోయాడు.

కొద్ది నిమిషాల తరువాత 'ఇంటికి వెళ్దాం తాతయ్యా' అన్నాడు. నాయుడు గారు నిరుత్సాహపడినా తొత్తురపాటు కనబడకుండా సరే అన్నాడు.

దారిపొడవునా ఇద్దరూ మౌనంలో అంతర్మధనం ఆస్వాదిస్తూ ఇంటికి చేరారు.

తదుపరి వారం రోజులు నిఖిల్ తాతయ్యతో పొలం వెళ్లి అక్కడనుండి తోటకు వెళ్ళడం సరదాగా మాట్లాడడం చేస్తున్నాడు కానీ అసలు విషయం చెప్పలేదు. నాయుడు గారు కూడా అడగాలని ఉన్నా అడగడానికి సంశయిస్తూ కాలమే అన్ని సమస్యలకీ పరిష్కారం చూపగలదని తన పెద్దరికానికి ఎక్కడా భంగపాటు రాకుండా నిఖిల్ ని జాగ్రత్తగా గమనిస్తూ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు.

కొడుకునడిగితే కసురుకుంటాడనే ఒక ఆలోచన. నిఖిల్ ఏమీ చెప్పడం లేదు. వాళ్ళు తిరిగి వెళ్ళే రోజు దగ్గర పడుతోంది. నేనేమీ చేయలేకపోయాననే బాధ మనసును ఊగిసలాడిస్తుంది.

*****

సెలవులు పూర్తయ్యాయి. తిరిగి వెళ్ళే రోజు రానే వచ్చింది. 'ఈ రోజైనా నిఖిల్ తో మాట్లాడే అవకాశం వస్తుందా!' నాయుడు గారికి సందేహం.

ఉదయాన్నే లేచి టీ త్రాగి అటూ, ఇటూ పచార్లు చేస్తున్నాడు నాయుడు గారు.

కొడుకు కోడలు పెట్టెలు సర్దుకుంటున్నారు. గౌరమ్మ వారికి కావలసిన అప్పడాలు, సున్నుండలు, అరిసెలు, కారం, మసాలా దినుసులు ఇంట్లో పనిచేసేవాళ్ళ సాయంతో పొట్లాలు కట్టించి సంచిల్లో సర్దుతుంది. ఎవరికి వాళ్ళు పనులు చేసుకుంటూ తీరికలేకుండా ఉన్నారు.

సామానులన్నీ సర్ది ఇక భోజన ఫలహారాలు తినడానికి సిద్ధమౌతూ నిఖిల్ ని పిలవడానికి గౌరమ్మ వాడి గదికి వెళ్లి చూస్తే అక్కడ లేడు. పొద్దున్నే ఎక్కడికి వెళ్ళుంటాడని అనుకుంటూ స్నానాల గదిలో ఉన్నాడేమో చూడమని కోడలికి పురమాయించింది. డాబా పైన ఉన్నాడేమోనని పనిమనిషిని పంపించింది.

ఇంట్లో ఎక్కడా లేడని నిర్ధారించుకొని గబగబా వెళ్లి అరుగుమీద కూర్చున్న నాయుడు గారితో 'నిఖిల్ ఇంట్లో లేడు. నీవేమైనా చూసావా?' అని అడిగింది.

'అబ్బే లేదు, వాడు పట్నం వెళ్తాడనే నేను పొలం వెళ్ళకుండా ఇక్కడ కూర్చున్నాను' అబద్ధం ఆడాడు నాయుడు గారు.

'అయ్యో ఎవరికీ తెలియకుండా ఎక్కడికి వెళ్ళుంటాడు?' తల గోక్కుంది గౌరమ్మ

నాయుడు గారు కూడా 'గంట నుండి నేనిక్కడే ఉన్నాను, నాకు కనబడకుండా ఎక్కడికి వెళ్ళుంటాడు? నేను లేకుండా పొలం వెళ్ళడు గదా!.' తనలో తానే గొణుక్కున్నాడు.

మళ్ళీ ఎందుకో 'పట్నం వెళ్లాలని ఏ అఘాయిత్యానికి పాల్పడలేదు కదా!' ఈ ఆలోచన రాగానే నాయుడు గారికి గుండె దడ పెరిగింది. ఊరంతటికీ పెద్దరికం చేసిన నాయుడు గారు మనవడు విషయం వచ్చేసరికి డీలా పడిపోయాడు. మనసు మనసులో నిలవడం లేదు. కాలు నేలపై నిలబడడం లేదు.

'ఇన్నాళ్ళు కాలం వృధా చేసి నేను తప్పు చేసాను. నాకు ఈ ప్రాయశ్చిత్తము జరగాల్సిందే. ఈ పాపానికి నాదే బాధ్యత. దేవుడా ఈ వయసులో నాకెందుకీ శిక్ష?' కన్నీళ్లు ఆగడం లేదు.

మెదడు తిమ్మిరెక్కి ఆకాశం వైపు చూస్తుంటే ఆలోచనలకు ఆనకట్ట పడింది.

ఎందుకో ఒక్కసారి తోట గుర్తుకొచ్చింది.

గత కొద్దిరోజులుగా నిఖిల్ ఎక్కువసార్లు తోటకెళ్లాలని అడిగి ఇద్దరూ కలిసి వెళ్ళడం జరిగింది. ఒకమారు తోటలో చూస్తే అనుమానం తొలగిపోతుందని ఒక్కడే బయల్దేరాడు.

*****

ఈ పరిస్థితుల్లో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తానొక్కడే ధైర్యంగా వెళ్ళడం ఒక సాహసమే. కానీ ఏదైనా అఘాయిత్యం జరిగి నలుగురికీ తెలిస్తే తనే బాధ్యత వహించాలన్న మనస్థాపం గుండెను పిండేస్తుంది. తెలియకుండానే పరుగు పరుగున తోట చేరుకున్నాడు. వయసుకు దగ్గ పని కాదు గానీ లెక్కచేయలేదు. వళ్ళంతా బాగా చెమటెక్కింది. దృష్టంతా నిఖిల్ పైనే వుంది.

తోట దగ్గరికి చేరుకుంటూనే కంటికి కనిపించినంత దూరం నుండి అన్ని మూలలు నిఖిల్ కోసమే తన కళ్ళు వెతుకుతున్నాయి. చెట్టో, నీడో ఏది కనపడినా నిఖిల్ అయ్యుంటాడని మరింతగా పరిగెడుతున్నాడు. అన్ని వైపులా చూసాడు. గత వారం రోజులుగా ఇద్దరూ వచ్చి కూర్చున్న గట్టు దగ్గర ఉండొచ్చని మెల్లగా అటు అడుగులు వేసాడు. తన అంచనా నిజమైంది. కళ్ళలో నీళ్ళు ఆగటం లేదు. ఈ సారి ఆపుకోలేకపోయాడు. చిన్న పిల్లాడిలా భోరున ఏడ్చాడు. పరిగెత్తుకుంటూ వెళ్లి నిఖిల్ ని వాటేసుకున్నాడు. ఇంకా గట్టిగా ఎక్కి, ఎక్కి ఏడ్చాడు.

'నిఖిల్! నిన్ను మళ్ళీ చూస్తాననుకోలేదు. దేవుడు నా మాట విన్నాడు. మళ్ళీ నిన్ను చూడగలిగాను' అన్నాడు నాయుడు గారు ఏడుస్తూ.

నిఖిల్ కి తాతయ్య ఎందుకు ఏడుస్తున్నాడో అర్థం కాలేదు. కానీ తాను మాత్రం ఏ అనుభూతికి లోనుకాకుండా నిశ్చలమైన మనస్సుతో ఒక స్థాణువులా ఉన్నాడు.
ఇద్దరి మధ్య కొంచెం సేపు మౌనం.

*****

నిఖిల్ తాతయ్యతో 'నా గురించి నీవు పడుతున్న బాధ నేను అర్థం చేసుకున్నాను తాతయ్యా. కానీ మా అమ్మా, నాన్నా ఎప్పుడూ నీవు ఆలోచించినంతగా నా గురించి ఆలోచించలేదు.' అన్నాడు.
మళ్ళీ నిశ్శబ్దం. నిఖిల్ ఎక్కి ఎక్కి ఏడుస్తున్నాడు. వాడిని అలానే కొంచెం సేపు ఏడవనిస్తే మనసు కొంత బరువు తగ్గుతుందని నాయుడుగారు హృదయానికి హత్తుకొని తన రెండు చేతులతో నిఖిల్ వీపుపై నిమిరాడు. రెండు నిమిషాల తరువాత నెమ్మదిగా నిఖిల్ ఏడుపు తగ్గింది. దగ్గరలో ఉన్న గట్టు మీద ఇద్దరూ కూర్చున్నారు.
'తాతయ్యా! ఇంట్లో ఎప్పుడూ అమ్మా, నాన్న చిన్న చిన్న విషయాలకు దెబ్బలాడుకుంటూ ఉంటారు. వాళ్ళు అలా దెబ్బలాడుతూ ఉంటే నేను ఎక్కడికి వెళ్ళాలో, ఎవరితో చెప్పాలో తెలీదు. కొన్నిసార్లు కొట్టుకున్నంత రాద్ధాంతం జరుగుతుంది. నేను ఇంట్లో ఉన్నానన్న విషయం పూర్తిగా మరచిపోతారు.
నా గదిలోకి వెళ్లి తలుపులు మూసుకుంటాను. కొన్ని రోజులైతే భోజనం లేకుండా అలానే పడుకుంటాను. కానీ వాళ్ళేమీ పట్టించుకోరు. ఎవరి అహం వారిది. అలా కొన్ని వారాలు, నెలలు ఇంట్లో మాటల్లేకుండా కాలం గడిచిపోతుంటుంది.
చిన్నప్పుడు నాకు ఏమీ అర్థం అయ్యేది కాదు. అందుకని చదువులోపడి అన్నీ మరచిపోయేవాడిని. ఇప్పుడు చదువు మీద పూర్తిగా శ్రద్ధ పోయింది తాతయ్యా. నేనింక హైదరాబాదు వెళ్ళకూడదనుకుంటున్నాను' నిఖిల్ తన మనసులోని మాట చెప్పాడు.
ఈసారి నాయుడుగారు విభ్రాంతికి గురయ్యారు. 'ఇంత పిన్న వయసులో నరక యాతన అనుభావిస్తున్నాడా నా మనవడు? తనలో తానే మధనపడుతూ బాల్యంలో అంతర్మధనానికి గురౌతున్నాడా?'
'నా పిల్లలు నలుగురికీ దగ్గరుండి పాఠాలు చెప్పకపోయినా స్ఫూర్తినందించే చైతన్య మూర్తులు కావాలని ఆకాంక్షించాను. ఈ ఊరొచ్చి ఉంటారన్న నమ్మకం లేకపోయినా చిన్నప్పటినుండి ఏదోరకంగా వారి అభివృద్ధికి తోడ్పడి తమ పిల్లల భవితకు బాటలు వేయగలరని ఎంతోమంది నమ్మకాన్ని వమ్ము చేయరన్న ఆశాభావం నిరాశగా మారదని ప్రశాంతంగా నిదురపోయాను.' నాయుడు గారిలో ఉద్వేగం.
ఇద్దరి మధ్య కొంచెంసేపు మళ్ళీ నిశ్శబ్దం రాజ్యమేలింది. మౌనంలో అగ్ని గోళాలు బ్రద్దలౌతున్నాయి. ఎవరూ ఏమీ మాట్లాడడం లేదు.
'ఈ తోటలో ప్రతీ మొక్క, చెట్టు నాతో మాట్లాడుతున్నట్లుంటుంది. ఇక్కడికి రాగానే ఆత్మీయంగా పలకరించినట్లుంటుంది. చూడు, ఈ బంతిపూవు ఎలా నవ్వుతోందో! హైదరాబాదులో మనుషులకంటే ఈ చెట్లే నయం తాతయ్యా' అన్నాడు నిఖిల్.
నాయుడు గారు మెల్లగా 'మీ నాన్నతో నేను మాట్లాడుతాను బాబు' అని ఇద్దరూ వెనుదిరిగారు.
గౌరమ్మ, రాఘవ, సుశీల వీరిద్దరూ మాట్లాడుతున్న సంభాషణలు వింటూ కళ్ళనీళ్ళ పర్యంతమయ్యారు.
నాయుడు గారు రాఘవ, సుశీల వైపు 'మీరు చేస్తున్న నిర్వాకం ఏమిటి? వాడి బాగోగులు కనిపెట్టకుండా ఏం వెనకేసుకొస్తున్నారు? ఇదేనా మీ సంస్కారం?' అన్నట్లు తీక్షణంగా చూసాడు. వారిద్దరూ కన్నీళ్ళతో నేలవైపు చూస్తూ ఉండిపోయారు.
గౌరమ్మ మాత్రం 'అయ్యో నాయనా నీలో ఇంత బాధ దాగి ఉందా!' అని నిఖిల్ ని గట్టిగా కౌగిలించుకొంది.

నాయుడు గారు నిఖిల్ దగ్గరకొచ్చి ‘నీవు బాగా చదువుకోవాలి నాయనా!  ఈ చెట్లు నీకు స్ఫూర్తినిచ్చే మానవ రూపాలు. ఇక్కడనుండి కొన్ని మొక్కల్ని తీసుకెళ్ళి మీ బాల్కనీలో పెంచుకో.’

‘మనుషులకుండే అహం, స్వార్ధం వీటికుండవు. ఎప్పుడూ నీకు తోడుగా ఉంటాయి. ఇంటికొస్తే పలకరిస్తాయి.  బయటకెళ్తే ఎప్పుడొస్తావా అని ఎదురుచూస్తూ ఉంటాయి.’

‘ఈ చెట్లు ప్రకృతి వైపరీత్యాలకు ఎదురొడ్డి తమ ధర్మం నిర్వర్తించడానికి తదేక దృష్టితో ఏపుగా ఎదిగి తమ వారసత్వ సంపదను మనకు ఎలా పంచిపెడుతున్నాయో నీవు కూడా అలానే కొన్ని తరాలకు స్ఫూర్తిదాయకం కాగలవని ఆశ పడుతున్నాను’ అన్నాడు.


తాతయ్య ఆశీర్వచనానికి సంతోషంతో కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. ‘అలాగే తాతయ్యా’ అన్నాడు నిఖిల్.


‘ఏదైతేనేం ఈ తోట ముచ్చటైన మూడోతరానికి కూడా చరిత్రగా నిలిచింది’  అన్నాడు నాయుడు గారు.

**శాక్రమెంటో తెలుగు సంఘం సంక్రాంతి కథల పోటీలో బహుమతి పొందిన న కథ "మూడు తరాల తోట"-**



❖❖❖❖❖




SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW

# సంగీత నాదామృతం

డా. పద్మ మల్లెల, సిడ్నీ



గత సంచికలో పేర్కొన్న జన్య రాగాల సాంకేతిక విభజ నను కొనసాగిస్తూ ముందుకు వెళితే విభజనలో తరువాతి అంశం సంపూర్ణ షాడవ రాగాలు. అనగా ఆరోహణలో అన్ని స్వరాలను అంటే7 కలిగి అవరోహణలో 6 స్వరాలను మాత్రమే కలిగినరాగాలనుసంపూర్ణషాడవరాగాలుగాపేర్కొనబడ్డాయి.

ఉదాహరణకు 21 వ మేళకర్త అయిన కీరవాణిరాగ జన్యం అయినటువంటి కిరణావళి

(సరిగమపదనిస/సదపమగరిస) రాగం,

20 వ మేళకర్త అయిన నఠభైరవి జన్య మయిన ‘మార్గహిందోళం’

(సరిగమపదనిస/ సనిదపమగస)

అనే రాగాలు ఈ కోవకి చెందిన కొన్ని ఉదాహరణలు.

ఇకరాగాలయొక్కసంపూర్ణవిభజనకుసంభందించినమరి

యొకఅంశం షాడవ సంపూర్ణ రాగాలు. వీటిలో ఆరోహణలో 6 స్వరాలు మాత్రమే ఉండి అవరోహణలో అన్ని అంటే 7 స్వరాలు కలిగి ఉంటాయన్న మాట. ఉదాహరణకు మరియొక ప్రసిద్ధ జనక రాగమయిన 28 వమేళకర్త హరికాంభోజి జన్యం అయిన కాంభోజి.

దీని ఆరోహణ అవరోహణలు:

‘సరిగమపదస/ సనిదపమగరిస’

అంటే ఆరోహణలో ని వర్జింప బడి 6 స్వరాలు అవరోహణ లోఅన్ని 7స్వరాలుఉన్నాయి కదా! అలా అన్నమాట. దీనికి ఇంకా ఉదాహరణలుముఖారిఅనేఅతి ప్రాచీన ప్రసిద్ధ జన్య రాగం ఇది 22 వ మేళకర్త అయిన ఖరహరప్రియ రాగ జన్యం. దీని ఆరోహణ అవరోహణలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

‘సరిమపనిదస/ సనిదపమగరిస’

దీనిలో ఆరోహణలో గాంధారం అనే స్వరం వర్జింపబడి 6 స్వరాలూ మరియూ అవరోహణలో అన్ని స్వరాలూ కలిగి ఉంది కనుక ఒక చక్కని షాడవ, సంపూర్ణ రాగంగా పేర్కొనవ చ్చు. ఇంకా 15 వ మేళకర్త జన్యమయిన ఘరజు, 28 వ మేళకర్త జన్యమయిన నారాయణగౌళ కూడా ఇంకొన్ని ఉదాహరణల క్రింద పేర్కొనవచ్చు.

ఇక ఈ విభజన పరంపరలో తరువాతి వర్గం ఔడవ సంపూర్ణ రాగాలు.అనగా ఔడవ అంటే 5 స్వరాలు కలిగిన రాగాలు అని మనం క్రితం సంచికలోచెప్పుకున్నాం కదా కనుక ఈరాగాలలోఆరోహణలో5స్వరాలుమాత్రమేఉండిఅవరోహణలో 7 స్వరాలూ ఉంటాయి. 29 వ మేళ జన్యమయిన 'ఆరభి' అనే రాగం ఈ కోవకి చెందినదే. అది ఈక్రింద ఇవ్వబడిన ఆరోహణ, అవరోహణ లను పరిశీలిస్తే అర్థం అవుతుంది.

'సరిమపదస/ సనిదపమగరిస'.

ఇంకా 'సరిగపదస/ సనిదపమగరిస' లతో 'బిలహరి'

మరియూ 'సరిమపదస/ సనిదపమగరిస' తో 15 వ మేళకర్త అయిన మాయామాళవగౌళ జన్య మయిన'సావేరి' , సగమపనిస/ సనిదపమగరిస' తో 8 వ మేళకర్త అయిన హనుమత్తోడిజన్య మయిన 'ధన్యాసి' లాంటివి ఇంకా అనేక రాగాలను చెప్పుకొనవచ్చు.

ఇప్పుడు సంపూర్ణ ఔడవ రాగాలంటే ఏమిటోచూద్దాం. ఈవిభాగంలోరాగాలలోఆరోహణసంపూర్ణంగాఅంటే7స్వరాలుండి అవరోహణలో 5 స్వరాలుమాత్రమే కలిగిన రాగాలన్న మాట.

ఉదాహరణగా 'గరుడధ్వని' అనేశంకరాభరణ రాగ జన్యాన్ని చెప్పుకోవచ్చు. పైన మనంచూసిన 'బిలహరి' అనే రాగాన్ని తిరగ తిప్పితే ఈ రాగం వస్తుందన్న మాట.అదెలాగో చూద్దాం.

బిలహరి:

సరిగపదస/ సనిదపమగరిస

గరుడధ్వని:

సరిగమపదనిస/ సదపగరిస

ఇంకాఈరకానికిచెందినరాగాలకిఉదాహరణ :'సరిగమపదనిస/ సనిపమరిస' తో అతి ప్రసిద్ధ నాట రాగం,

'సరిగమపదనిస/ సనిదమగస' అనే ఆరోహణ అవరోహణ లతో 20 వ మేళజన్యమయనసారమతిరాగంమొదలయినవి.

ఇక ఔడవ షాడవ రాగాలనే మరియొక వర్గాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. ఈ వర్గంలో పేరుని అనుసరించిఆరోహణలో 5 స్వరాలు అవరోహణలో 6 స్వరాలు ఉంటాయి. ఉదాహరణ గా అందరికి చిరపరిచిత మయిన 'శ్రీ గణనాథ' మొదలయిన పిళ్ళారి గీతాలు గల 'మలహరి' అనే రాగం. ఈ రాగం15 వ మేళకర్త అయిన మాయామాళవగౌళ జన్యం. 'సరిమపదస/ సదపమగరిస' అనే ఈ రాగాన్ని పరిశీలిస్తేగాంధారనిషాదాలు వర్జింపబడి5స్వరాలతోఆరోహణనిషాదంమాత్రమేవర్జింపబడి 6 స్వరాలతో అవరోహణకనుక ఈ రాగం ఔడవ షాడవ రాగానికి చక్కని ఉదాహరణ. ఈ కోవకిచెందిన మరియొక రాగం22 వ మేళకర్త (ఖరహరప్రియ) జన్యమయిన 'జయ మనోహరి'. దీని ఆరోహణ అవరోహణ:

'సరిగమదస/ సనిదమగరిస'.

ఇదే ఒరవడిలో తరువాతి వర్గం షాడవ ఔడవ రాగాలు అంటే ఆరోహణలో6 స్వరాలు అవరోహణలో 5 స్వరాలు కలిగి ఉంటాయి. ఉదాహరణకి మనకి తెలిసిన త్యాగరాజ కీర్తన 'బ్రోవ భారమా' అనే కీర్తన కలిగిన 'బహుదారి' అనే రాగం. ఈ రాగం త్యాగరాజ స్వామి కనుగొన్నారని ప్రతీతి. ఈ రాగ ఆరోహణ అవరోహణ 'సగమపదనిస/ సనిపమగస'. ఈ రాగం 28 వ మేళకర్త అయిన హరికాంభోజి జన్యం. ఇంకొక ఉదాహరణ 'నాటకురంజి'.

ఈవర్గంతోకొంతవరకూరాగవిభజనముగిసిందనిచెప్పవచ్చు.కానీఇంకావక్రరాగాలువాటివిభజనమరియుద్వైవతాంత్య,నిషాదాంత్య మొదలయినవిభాగాలగురించివచ్చేసంచికలోతెలుసు కుందాం.

ఇక ఇప్పుడు పైన ముచ్చటించుకున్న 'బ్రోవ భారమా' అనే కీర్తన పరిశీలిద్దాం. ఈ కీర్తన సాహిత్యం:

పల్లవి:

బ్రోవ భారమా రఘురామ

భువనమెల్ల నీవై నన్నొక్కని ||బ్రోవ||

అను పల్లవి:

శ్రీ వాసు దేవ అండ కోట్ల కుక్షిని

యుంచుకో లేదా నన్నొక్కని ||బ్రోవ||

చరణం:

కలశాంబుధిలో దయతో నమరులకై

అదిగాక

గోపికలకై కొండ లెత్తలేదా కరుణాకర

త్యాగరాజ నుత||బ్రోవ||

ఈ కీర్తనను పరిశీలిస్తే సాహిత్య పరంగా ప్రశ్నార్థకం అనే ప్రక్రియ కనపడుతుంది. అంతే కాక ఎప్పుడూ రాముని మీద సాగే త్యాగరాజ కీర్తనలకు భిన్నంగా ఇందులో కృష్ణావతారం మరియూకూర్మావతారంగురించినసూచనకనపడుతుంది.

అది ఎలాగో చూద్దాం. అను పల్లవి లో శ్రీ వాసుదేవ అండ కోట్ల కుక్షినిఅనగాఈసకలచరాచరప్రపంచాన్నినీలోఉంచుకుని నన్ను ఒక్కడిని రక్షించటం నీకు అంత భారమైందా? స్వామీ అనే ప్రశ్నార్థకం సాహిత్య పరమైన ప్రక్రియే కదా!

ఇక చరణానికి వస్తే కలశాంబుధిలో అనే చోట అమృత మథనం లో దేవతలను కరుణించి మేరు పర్వతాన్ని, అంతే కాకుండా కృష్ణావతారంలో గోపగోపికలకోసంగోవర్ధనపర్వతాన్ని (కొండలెత్త లేదా?)ఎత్తి ఈ ప్రపంచ భారాన్ని మోసిన నీకు ఈ త్యాగరాజును రక్షించటం అంత బరువా? స్వామీ అనే అర్థం స్ఫురిస్తుంది కదా! కనుక ఇటువంటిఅజరామరమైనసంగీత సాహిత్యాలతోమననికరుణించినత్యాగరాజస్వామికిమనసారా వందనాలు సమర్పించుకుంటూ, గడచిన పుష్య బహుళ పంచమి నాడు జరిగిన ఆయన ఆరాధననుస్మరించుకుంటూ

శ్రీ త్యాగరాజవారి బ్రోవ భారమా కీర్తన గాయకులు శ్రీ జేసుదాసు గారి గళంలో ఈ లింకు ద్వారా విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=eyie7dibOcY

❖❖❖❖❖

# SIRI SAMPADA'S

## TELUGU VOICE OF AUSTRALIA

## WHY INVEST WITH US ?

Duplex villas starting at just ₹34.99lakhs

Located right next to a 1000 acre Green Special Economic Zone On Hyderabad - Bangalore NH 44

Assured monthly returns Upto ₹15000 a month

THE WHITE VILLAS
JADCHERLA



**+91 98854 54012 - +91 9908502222**

SIRI SAMPADA
Trust . Innovation . Tradition
**www.sirisampada.com**

In Association With

Telugu Association Sydney

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా

చిత్రం: భక్త కన్నప్ప (1976)

సంగీతం: చెళ్ళపిళ్ళ సత్యం

సాహిత్యం: వేటూరి

గానం: వి.రామకృష్ణ

పల్లవి:

శివ శివ శంకర భక్తవ శంకర

శంభో హరహర నమో నమో

శివ శివ శంకర భక్తవ శంకర

శంభో హరహర నమో నమో

చరణం: 1

పున్నెము పాపము ఎరుగని నేను

పూజలు సేవలు తెలియని నేను

పున్నెము పాపము ఎరుగని నేను

పూజలు సేవలు తెలియని నేను

ఏ పూలు తేవాలి నీ పూజకు

ఏ పూలు తేవాలి నీ పూజకు

ఏ లీల చేయాలి నీ సేవలు

శివ శివ శంకర భక్తవ శంకర

శంభో హరహర నమో నమో

చరణం: 2

మారేడు నీవని ఏరేరి తేనా

మారేడు దళములు నీ పూజకు

మారేడు నీవని ఏరేరి తేనా

మారేడు దళములు నీ పూజకు

గంగమ్మ మెచ్చిన జంగమయ్యవని

గంగమ్మ మెచ్చిన జంగమయ్యవని

గంగను తేనా నీ సేవకూ

https://www.youtube.com/watch?v=UWHST0gqkWM

❖❖❖❖❖







❖❖❖❖❖




08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android** | **iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**

**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 - 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్న వారు;
కారక్రమాలకు ఆర్థికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్న వారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్న వారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమఱ్ఱి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**

❖❖❖❖❖



# బాలవాహిని

**సామెతలు:**

- మొదలు పెడితే సగం పని అయినట్లే
- నిజం దేవుడెరుగు నీరు పల్లమెరుగు
- నిజము నిలకడ మీద తెలుస్తుంది
- పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం
- మనసుంటే మార్గం ఉంటుంది
- మౌనం అర్ధాంగీకారం

**శ్లోకం**

వందే శంభు ఉమాపతిం

సురగురుం వందే జగత్కారణం ।

వందే పన్నగ భూషణం మృగధరం

వందే పశూనాం పతిం ।

వందే సూర్యశశాంక వహ్నినయనం

వందే ముకుందప్రియం ।

వందే భక్తజనాశ్రయం చ వరదం

వందే శివం శంకరం ॥

పొడుపు కథలు

టిక్కు టిక్కు బండి, టక్కులాడి బండి, సాగిపోవు బండి, ఆగని బండి - గడియారం

ఎర్ర ముక్కు దొర ఎంతసేపు నిల్చుంటే అంత పొట్టివాడవుతాడు - కొవ్వొత్తి

పళ్ళు ఉన్నాయి కాని నోరు లేదు - రంపం

❖❖❖❖❖

## మన తెలుగు సినిమా హాస్య రచయితలు

సినిమాలలో హాస్యం పండించిన హాస్య రచయితలు ముఖ్యంగా ముళ్ళపూడి వెంకటరమణ, భమిడిపాటి రాధాకృష్ణ, జంధ్యాల, ఆదివిష్ణు, దివాకర్బాబు, సంకరమంచి పార్థసారథి ఇలా వీరంతా వారి కలంతో హాస్యపాత్రలను సృష్టించారు, ప్రేక్షకులను మైమరిపింపచేసారు. హాస్యనటులకు జీవితాన్ని ప్రసాదించారు. అందాలరాముడు చిత్రంలో తీతా, ఆమ్యామ్య ఊతపదాలతో అల్లు రామలింగయ్య మరియు రాజబాబు సంభాషణలు ముళ్ళపూడివారి చక్కని హాస్యగుళికలు. జంధ్యాల సృష్టించిన సుత్తి అనే పదంతో ఇరువురు హాస్య జంట సుత్తివేలు మరియు సుత్తి వీరభద్రరావు వెలుగులోకొచ్చారు.






❖❖❖❖❖








❖❖❖❖❖






❖❖❖❖❖

# లీపు సంవత్సరం

వెబ్ సేకరణ, కూర్పు శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ

ఈ నెల ఫిబ్రవరి ప్రత్యేకత గుర్తించారా. ఒక రోజు మనకు అదనంగా వచ్చింది. నాలుగేళ్ళకు ఒకసారి వచ్చే లీపు సంవత్సరంలో ఫిబ్రవరి 29 వ తేదీ. ఒక కాలెండరు సంవత్సరంలో అదనంగా ఒక రోజు వస్తే దానిని లీపు సంవత్సరం అంటారు. 2020 ఫిబ్రవరి నెలలో మొత్తం 29 రోజులుంటాయి. దీనిని లీపు సంవత్సరం అని అంటారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు లీపు సంవత్సరం వస్తుంది. మామూలుగా సంవత్సరానికి 365 రోజులుంటాయి. అదే లీపు సంవత్సరంలో ఒకరోజు ఎక్కువగా ఉంటుంది కాబట్టి 366 రోజులు ఉంటాయి. ఆ ఎక్కువగా వచ్చిన రోజు ఫిబ్రవరిలో నమోదవుతుంది.

గ్రెగేరియస్ క్యాలెండర్ ప్రకారం లీప్ సంవత్సరం లోని 60 వ రోజు సంవత్సరాంతమునకు ఇంకా 306 రోజులు మిగిలి ఉన్నాయి. ఈ తేదీ నాలుగు సంవత్సరాలకు ఒకసారి వస్తుంది ఫిబ్రవరి 29 లీపు సంవత్సరంలో అదనంగా ఉండే రోజు నాలుగు చేత శేషం లేకుండా భాగించు సంవత్సరం.

అసలు లీపు సంవత్సరం అంటే ఏమిటి ఆ సంవత్సరంలో మిగతా అన్ని నెలలనూ వదిలేసి ఫిబ్రవరిలోనే ఒకరోజు ఎందుకు అదనంగా వస్తుంది అన్న ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే ఒకసారి చరిత్ర పుటలు తిరగేయాలి.

భూమి సూర్యుడి చుట్టూ పరిభ్రమిస్తుందని మనకందరికీ తెలుసు.. ఇలా సూర్యుడి చుట్టూ ఒక ప్రదక్షిణం పూర్తి చేసుకోవటానికి భూమికి సరిగ్గా 365 రోజుల 5 గంటల 48 నిముషాల 46 సెకన్లు పడుతుంది. అంటే 365 రోజుల మీద ఒక పావు పూట అన్న మాట. ఈ అయిదు గంటలని ఒక రోజుగా తీసుకోలేం, అలా అని క్యాలెండర్ లో అలానే వదిలేస్తే? కాలం గడిచే కొద్దీ కొన్ని సంవత్సరాలకి క్యాలెండర్ లో తేదీల లెక్కలు గందర గోళం గా తయారవుతాయి. అందుకే ఈ అదనపు 5 గంటల 48నిమిషాల మాట సంగతి…

అయితే సంవత్సరంలో 12 నెలలు ఉండగా కేవలం ఫిబ్రవరి నెలకే 29 రోజులెందుకు? అదేదో డిసెంబర్ నెలకే ఒకరోజు అదనంగా చేరిస్తే కొత్త సంవత్సరం వేడుకలని ఇంకాస్త ఎక్కువ సేపు చేసుకునేవాళ్లం కదా..! అయితే ఇక్కడా ఒక విషయం ఉంది… అప్పట్లో అంటే క్రీస్తు పూర్వం గ్రీస్, రోమన్ ల ప్రభావమే ఎక్కువగా ఉండేదన్న సంగతి తెలుసు కదా… రోం చక్రవర్తిగా జూలియస్ క్యేసర్ చక్రవర్తిగా బాధ్యతలు స్వీకరించేంత వరకూ రోమన్ క్యాలెండర్‌లో సంవత్సరానికి 355 రోజులు మాత్రమే ఉండేవి. ప్రతీ రెండు సంవత్సరాలకు 22 రోజులు ఉన్న ఒక నెల అదనంగా చేరేది. ఈ గందర గోళం వద్దనుకున్న క్యాసర్ ఈ క్యాలెండర్ విధానంలో మార్పులు చేసి మొదటి శతాబ్దంలో మెరుగైన క్యాలెండర్‌ను ప్రజలకు అందించాలని నిర్ణయించారట.

ఆదేశించింది రాజు కదా అందుకే మేధావులందరూ కలిసి కిందా మీదా పడి 365 రోజుల క్యాలెండర్‌ను రూపొందించారు. ప్రతీ నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఒక రోజు ఎక్కువ వస్తుందనీ, అందువల్ల ఆ రోజును ఆగస్టు నెలలో కలపాలనీ అనుకున్నారు, మొత్తం మీద రోమన్ క్యాలెండర్‌లో ఫిబ్రవరి నెలకు 30 రోజులు, జులై నెలకు 31 రోజులు, ఆగస్టు నెలకు 29 రోజులు ఉండేలా నిర్ణయించారు. అయితే ఆ ముచ్చటా ఎక్కువ రోజులు ఉండలేదు… జూలియస్ క్యాసర్ తర్వాత చక్రవర్తిగా అధికారం చేపట్టిన "క్యేసర్ ఆగస్టస్" ఈ క్యాలెండర్‌లో తనకు నచ్చినట్టు మరికొన్ని మార్పులు చేశాడు. తాను పుట్టిన నెల అయిన ఆగస్టుకు తక్కువ రోజులు ఉండటం ఆయనకు ఇష్టం లేకుండా పోయింది. దీంతో క్యాలెండర్‌లో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్నాడు. అంతకు ముందు చక్రవర్తి జూలియస్ క్యేసర్ పుట్టిన నెల అయిన ఫిబ్రవరికి రోజులు తక్కువ చేసి, తాను పుట్టిన ఆగస్టు నెలకు సంపూర్ణంగా 31 రోజులు ఉండేట్లు క్యాలెండర్‌లో మార్పులు చేయించారట.దాంతో పాపం ఫిబ్రవరి చిన్నదైపోయింది. అందుకే ప్రతీ లీపు సంవత్సరం లో వచ్చే అదనపు గంటల రోజుని ఫిబ్రవరికి ఇచ్చాడట క్యాసర్ ఆగస్టస్" అదండీ సంగతీ… చక్రవర్తుల పుట్టినరోజుల వల్ల ఆగస్టు అలా ఎదిగి పోయిందీ… ఫిబ్రవరి ఇలా చిన్నదై పోయి నాలుగేళ్ళకోసారి ఇలా లీప్ మంత్ గా సంతృప్తి

పడుతోంది. పాపం ఇవన్నీ పక్కన పెడితే ఈ ఫిబ్రవరి 29న పుట్టిన వాళ్ళ సంగతే కాస్త కంగారు వ్యవహారం ఔతోంది పుట్టిన రోజు ఎప్పుడు చేసుకోవాలో అర్థం కాక బిక్కమొహం వేస్తూంటారు...

లీపుదినం నాడు జన్మించిన వారిని లీపులింగ్స్, లీపర్స్ గా పిలుస్తారు. అలా లీపు సంవత్సరం లో ఫిబ్రవరి 29 న జన్మించినవారు మన మాజీ ప్రధాని మొరార్జీదేశాయ్. ప్రముఖ నృత్యకళాకారిణి శ్రీమతి రుక్మిణిదేవి అరండేల్ కూడా ఇదే రోజు జన్మించారు.

❖❖❖❖❖




❖❖❖❖❖





Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

తెలుగు బడి

Telugu Badi

# తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School

**We provide:**

- Caring teachers
- Personal attention
- Attractive learning activities
- Outcomes based teaching

**A great opportunity for your child to learn Telugu.**

Enrol in your nearest school today for 2020 starting on Sun, 2-Feb-2020.

**Our Schools:**

- Strathfield South PS
- Hambledon PS (Quakers Hill)
- Darcy Rd PS (Wentworthville)
- Eastwood PS
- Beaumont Hills PS (Kellyville)

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org




తెలుగు అసోసియేషన్ సిడ్నీ

